Estd. 1928

# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

# The Bombay Andhra Mahasabha & Gymkhana

Public Trust Regd. No. F-801 (Bom), Societies Regd. No. 1258/1943-44
10-C, Lakhamshi Napoo Road, Dadar (E), Mumbai - 400 014, Tel.: 24144377 / 24144388, Fax: 24119832
E-mail: mahasabha@gmail.com Certificate of 80-G u/s of the I.T. Act No.: DIT(E)/MC/80G/277/2009-10 Web: www.bamsg.org

సంపుటి - 81 సంచిక - 03 అక్టోబర్ - నవంబర్ - 2015

తెలుగు భాషా, సాహితీ, సంస్కృతి, కళల, క్రీడల వార్తా విశేషాల..

# దర్పణం



## దసరా మరియు దీపావళి పర్వదిన శుభాకాంక్షలు

పి. పాండురంగం : 9833508311
పి. సతీష్ : 7506897643

!! హరే కృష్ణ !!

ఫోన్ : 2430 9171
సోమవారం 2.00 గం. వరకు







# శ్రీ కృష్ణ జ్యేలర్స్



సంస్థాపకులు
కాలిదాస్, క్రాంతి & బ్రదర్స్



మా వద్ద తెలుగువారి అన్ని రకముల బంగారము ఆభరణాలు 23 KDM, 916 హాల్‌మార్క్‌తో గ్యారంటిగా చేయబడును. తయారు నగలు, వెండి పట్టగొలుసులు, నవరత్నములు లభించును

మా సంస్థ ద్వార దక్షిణ ముంబయిలో 3 బ్రాంచిలు నమ్మకముతో విజయవంతముగా కొనసాగుచున్నవి.

## శ్రీ కృష్ణ జ్యేలర్స్ బంగారం స్కీం చిట్టి సౌకర్యము

| ప్రతి నెల జమా రూ. | మొత్తం నెలలు | మొత్తం జమా రూ. | బంగారు ఆభరణము లభించును | నగదు రూపము/ప్యూర్ బంగారం |
|---|---|---|---|---|
| 500 | 15 | 7500 | 8500 | 8000 |
| 1000 | 15 | 15000 | 17000 | 16000 |
| 1500 | 15 | 22500 | 25500 | 24000 |
| 2000 | 15 | 30000 | 34000 | 32000 |
| 3000 | 15 | 45000 | 51000 | 48000 |

షాప్ నం. 3, మావ్‌జి మెన్షన్, రాణు శేర్ బిల్డింగ్ ఎదుట, ఖేడ్‌గల్లి,
సయాని రోడ్, ప్రభాదేవి, దాదర్ (ప), ముంబయి - 400 025.

Advt.



# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

# The Bombay Andhra Mahasabha & Gymkhana

10-C, Lakhamshi Napoo Road, Dadar (E), Mumbai - 400014, Tel.: 24144377 / 24144388, Fax : 24119832
E-mail: mahasabha@gmail.com Web: www.bamsg.org

దర్పణం | తెలుగు భాషా, సాహితీ, సంస్కృతీ, కళల, క్రీడల వార్తా విశేషాల పత్రిక | ఆక్టోబర్ - నవంబర్ - 2015



**అధ్యక్షులు / సారథ్యం**
**సంగం ఏక్‌నాథ్**

**ప్రధాన కార్యదర్శి / సహకారం**
**యాపురం వెంకటేశ్వర్**

**ఉపాధ్యక్షులు / సంపాదకులు**
**సంగెవేని రవీంద్ర**

**సంపాదక వర్గం**

**ద్యావరిశెట్టి గంగాధర్**
ఉపాధ్యక్షులు, పరిపాలనా విభాగం

**వేముల మనోహర్,**
ఉపాధ్యక్షులు, సాంస్కృతిక విభాగం

**యెలిగేటి రాజ్‌కుమార్**
సంయుక్త కార్యదర్శి, పరిపాలనా విభాగం

**అల్లం నాగేశ్వరరావు**
సంయుక్త కార్యదర్శి, సాంస్కృతిక విభాగం

**పిట్ల బాలక్రిష్ణ**
సంయుక్త కార్యదర్శి, సాహిత్య, క్రీడా విభాగం

**బడుగు విశ్వనాథ్**
కోశాధికారి

**కటుకం గణేశ్**
ప్రజా సంబంధాల బాధ్యులు

**సంపాదక సహకారం**
**గాలి మురళీధర్**


ఈ సంచికలో... మహాసభ కార్యక్రమవివరాలు, కవితలు, కథలు, వింతలు విశేషాలు, వ్యాసాలు... వార్తలు జోక్స్... కార్టూన్‌లు, ఇంకా ... మీకు నచ్చే, మీరు మెచ్చే, ఎన్నో ఫీచర్స్...

## చెప్పాలనుంది..

నమస్కారం...!

సభ్యులందరికీ దీపావళి పర్వదిన శుభాకాంక్షలు..! మీ ఇంటిల్లి పాది ఈ సంవత్సరమంతా దీపం వెలుగుల్లాగే కాంతులీనుతూ ఉండాలనీ, మీ జీవితాల్లో నవ్వుల పువ్వులు విరబూయాలనీ ఆంధ్రమహాసభ తరపున కోరుకుంటూ శుభాకాంక్షలం దిస్తున్నాం.

క్రమక్రమంగా మీ అందరి సహాయ సహకారాల వల్ల మనమంతా కాంక్షించే ఆంధ్రమహాసభ డెవలప్‌మెంట్ దిశగా అడుగులు వేస్తున్నాం. ప్రతి అంశం పారదర్శికంగా ఉండాలనే ఉద్దేశ్యంతో కార్యవర్గంలోని ప్రతి సభ్యుడి అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటూ, సందేహనివృత్తి చేస్తూ సామరస్యంగా, సమన్వయంగా ముందుకు సాగుతున్నాం.



ఇటీవలే టెండర్ ప్రక్రియను పూర్తి చేశాం. వివిధ భాషలకు చెందిన వార్తాపత్రికల్లో నోటీసులు వేయించాం. ఒక సమర్థవంతులైన, నిపుణులైన కమిటీ సాంకేతిక విషయాలను పర్యవేక్షించేందుకు నియమించాం. అన్ని రకాలుగా, అభివృద్ధే మంత్రంగా, సభ్యులందరికీ సంతృప్తి కలిగేలా చర్యలు తీసు కుంటున్నాం.

గత కొంత కాలంగా మహాసభ నూతన జీవితసభ్యుల సభ్యత్వం గురించి ఏర్పడ్డ ఆటంకాలను కూడా పరిష్కరించాం. అయిదు వందలు పై చిలుకు వచ్చిన సభ్యత్వ దరఖాస్తులను పరిశీలించి అందులోంచి కార్యవర్గం తీర్మానించిన ప్రకారం వంద మంది నూతన సభ్యులను లాటరీ ద్వారా చేర్చుకున్నాం. మిగతా వంద మందిని వచ్చే నెలలో లాటరీ నిర్వహించి చేర్చుకుంటామని మనవి చేస్తున్నాం.

దర్పణం పై మీరు చూపిస్తున్న అభిమానానికి ధన్యవాదములు. అయితే దర్పణానికి మీ రచనలను, మీ పుట్టిన రోజు సందర్భాలను, మీరు సాధించిన విజయాలను, మీరు పర్యటించిన ప్రదేశాల విశేషాలను రాసి ఒక నెల ముందు మాకు పంపండి. పరిశీలించి ప్రచురిస్తాం.

మీ అందరికీ శుభమగుగాక...!!

**సంగం ఏక్‌నాథ్**
**అధ్యక్షుడు**

**యాపురం వెంకటేశ్వర్**
**ప్రధాన కార్యదర్శి**

# దాహం

నడుస్తున్న చెట్లమీద — నగ్నముని
గుసగుసలాడే ఆకులు
జడుస్తూ తూలుతూ కునుకుతున్న
వ్రణాలపై వాలే కాకులు
ఆకారం లాగే వికారంగా
వాంతి చేసుకునే వీధులు
నగరం మూపు మీద వాపు మీద
పెద్దల విగ్రహాలు...

కందువా కింద
కండకావరం కింద
పిట్ట
రెట్ట
ఆ విగ్రహం బ్రతికున్నప్పుడు
చుట్టూ ఎన్ని గ్రహాలు
కోడి పుంజు కొట్లాటలు
సిమెంట్ కాంట్రాక్టులు
ప్లేట్లలో ఫోర్కుల కింద
అలగాజనాలు
జైళ్ళలో బండరాళ్ళు
కప్పుకున్న అమాయకులు
నీచం జారత్వం పశుత్వం
ప్రవహిస్తాయి సైడు కాలువలు
అవి చివరికి ఆక్రమిస్తాయి
విగ్రహాలు కాబోయే రక్తనాళాలు
ఇంతెందుకు నడుస్తున్న చెట్లనడుగు
గుసగుసలాడే ఆకుల్నడుగు
పెద్దపెద్ద హొటళ్ళలో గోడల్నడుగు
చెరచబడ్డ వీధుల్నడుగు
ఏం చేశావు బ్రతికుండగా
ఏం కూశావ్ బహిరంగ సభల్లో
ఇంత జరిగి ఎట్లా నిద్రపోతున్నావ్
నిర్మల నక్షత్రం కింద

నగరం మూపు మీద వాపు మీద
అసహ్యంగా నిలబడ్డ ఆ విగ్రహాన్నడుగు...!!

❀❀❀

# సభ్యుల మనోగతం

## పత్రిక బాగుంది

దర్పణం పత్రిక ప్రాథమికంగా మహాసభ సమాచార పత్రికే అయినప్పటికీ, మీరు వివిధ అంశాల పట్ల స్పందిస్తున్న తీరు చాలా బాగుంది. అంతేగాక, కవితలు, కథలు, సంఘటనలు కూడా ప్రచురించి ముంబై నుండి వెలువడుతున్న ఒక మాసపత్రికలాగ తీర్చిదిద్దుతున్నారు. అందుకు మహాసభ యాజమాన్యానికి, కార్యవర్గానికి, సంపాదక మండలికి ధన్యవాదములు. కవితలు కొన్ని బాగున్నప్పటికీ ఇంకాస్త ఉత్తమ కవితల్ని ఎంపిక చేయాలని మనవి.

— గట్టుపెల్లి గంగాధర్

## ముఖచిత్రం బాగుంది.

డా॥ గాయత్రీదేవిగారు వేసిన ముఖచిత్రం హృద్యంగా ఉంది. బాపు బొమ్మను గుర్తుకు తెచ్చింది. ఆ ముఖచిత్రం వల్ల దర్పణం కొత్త సొగసులు ఆపాదించుకుంది. డా॥గాయత్రీదేవి మాకు ఒక రచయిత్రిగా, వైద్యురాలిగా, టీవీ కార్యక్రమ నిర్వాహకురాలిగా మాత్రమే తెలుసు. ఇంత అద్భుతమైన చిత్రకారిణ గా తెలియదు. భవిష్యత్తులో ఆమె మరిన్నీ కళాఖండాలను చిత్రించాలనీ కోరుకుంటున్నాం.

అదీగాక, దర్పణంలో కొన్ని ప్రత్యేక శీర్షికలు నిర్వహిస్తే బాగుంటుందని నా సూచన. ప్రతి నెలా ఒక కథ తప్పకుండా ఉండేలా చూసుకుంటే ముంబై పాఠకులకు ఒక సమగ్ర పత్రికను ఇచ్చిన వారవుతారు. నేను మహాసభ సభ్యుడ్ని కాకపోయినా ఒక స్నేహితుడి ఇంటిలో చదువుతూ ఉంటాను. సభ్యులు కాని వారికి కూడా దర్పణం అందే అవకాశం ఏవైనా ఉందా అన్నది పరిశీలించాలని మనవి. అందరికీ దీపావళి శుభాకాంక్షలు.

— మిట్టపెల్లి సంజీవ్

## వ్యాసాలు బాగున్నాయి

దర్పణంలో మీరు ప్రచురించిన మూడు వ్యాసాలు చాలా బాగున్నాయి. పోతు రాజారాం గారు రాసిన 'రెండు రాష్ట్రాల నేపథ్యంలో ముంబైలో తెలుగు ప్రజల ఐక్యత' అనే వ్యాసం సమయానుకూలంగా ఉంది. అట్లాగే, ప్రముఖ పాత్రికేయులు గుండారి శ్రీనివాస్ రాసిన 'విద్య వైద్య సామాజిక రంగాల్లో తెలుగువారి సమస్యలు' అనే వ్యాసం కళ్ళు తెరిపించేలా ఉంది. దర్పణంలో ఇలాంటి చైతన్యవంతమైన వ్యాసాలు ప్రచురించడం చాలా అవసరం. సంగెవేని రవీంద్ర రాసిన 'మహారాష్ట్రలో తెలుగు సాహితీ వికాసం..' అనే వ్యాసం కూడ ఎంతో సమాచారయుక్తంగా ఉంది. ఇలాంటి పరిశోధనాత్మక వ్యాసాలు ప్రస్తుత తరానికి అందించేందుకు కృషి చేస్తున్న మీకు అభినందనలు.

— బాలె సత్యనారాయణ

**జరిగిన కార్యక్రమాలు**

## వరలక్ష్మీ వ్రతం

**తేది: 11.09.2015, శుక్రవారం**









మంగళప్రదమైన శ్రావణ మాస శుక్రవారం నాడు అంటే 11 సెప్టెంబర్, 2015 నాడు ఉదయం మహిళాశాఖ అధ్వర్యంలో 'శ్రీ వరలక్ష్మీ వ్రతాన్ని' నిర్వహించారు. వేదపండితులు తాడూరి మోహన్ నేతృత్వంలో శాస్త్రోక్తంగా ఎంతో ఘనంగా ఈ వ్రతం జరిగింది. వందలాది మంది మహిళలు ఈ వరలక్ష్మీ వ్రతం కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళా శాఖ అధ్యక్షురాలు ఎమ్. మేఘమాల, కార్యదర్శి జి. బాలామణి మహిళలందరికీ ఎంతో ఆత్మీయంగా స్వాగతం పలికారు.

పూజానంతరం లక్ష్మీదేవి గారి భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆధ్యాత్మికత వెల్లివిరిసిన ఈ భజన కార్యక్రమం సభికుల్లో మానసిక ప్రశాంతత కలిగించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ మహాప్రసాదాన్ని అందించారు. అంతేగాక, చందన తాంబూలాలతో సత్కరించారు. మహిళాశాఖ కార్యవర్గ సభ్యులతో పాటు వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ఎంతో మంది మహిళలు ఈ కార్యక్రమంలో ఎంతో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

---

**జరిగిన కార్యక్రమాలు**

## వినాయక చవితి వేడుకలు

**తేది: 17.09.2015**
**మరియు 23.09.2015**







భాష, సాహితీ, కళల పరిరక్షణే కాకుండా పలు సామాజిక అంశాల పై ఆంధ్రమహాసభ తమవంతు సేవల్ని గత తొమ్మిది దశాబ్దాలుగా అందస్తూ వస్తోంది. వాటితో పాటు ఆధ్యాత్మిక రంగానికి చెందిన కార్యక్రమాలు కూడా ఎన్నో నిర్వహిస్తోంది. అదే కోవలో ప్రతి సంవత్సరం ఆంధ్రమహాసభలో వినాయక ప్రతిష్ఠాపన జరుగుతుంది.

వినాయక చవితి సందర్భంగా తేది 17.9.2015 నాడు వినాయక విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి ఆంధ్రమహాస ప్రాంగణంలో ప్రతిష్ఠించారు. ఆనాటి ప్రతిష్ఠాపన ఉత్సవాలకు ఆంధ్రమహాసభకు చెందిన కార్యవర్గ సభ్యులు, జీవిత సభ్యులెందరో హాజరయ్యారు. ప్రతి సంవత్సరం అయిదు రోజులు పూజలు నిర్వహించి అయిదో నాడు వినాయక నిమజ్జనం చేయడం ఆంధ్రమహాసభలో పరిపాటిగా వస్తోంది.



కానీ, ఈ సంవత్సరం ఏడు రోజుల పాటు ప్రతిరోజూ ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి ఏడవ రోజు భారీ వైభవంగా వినాయకుడిని నిమజ్జనానికై తరలించారు. ఈ నిమజ్జన కార్యక్రమానికి ప్రముఖ సినీనటి శాంతిప్రియ ముఖ్యఅతిథిగా వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాసభ అధ్యక్షులు సంగం ఏక్‌నాథ్ ఆహ్వానం పై విచ్చేసిన శాంతిప్రియ మహాసభ జీవిత సభ్యురాలు కూడా కావడం విశేషం.



అధ్యక్షులు సంగం ఏక్‌నాథ్ దంపతులు, ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ దంపతులు, ధర్మకర్తల మండలి చైర్మెన్ పోతు రాజారాం, వేంకటేశ్వర స్వామి పూజామందిరం ట్రస్టీ ఏఎస్ఆర్ కృష్ణప్రసాద్ తదితరులు వినాయకుడికి వీడ్కోలు పూజలు నిర్వహించారు.

ఈ వీడ్కోలు పూజలో ధర్మకర్తల మండలి సభ్యులు మార్గం రాజ్‌పాల్, రాజగిరి అశోక్, పరిపాలనా శాఖ ఉపాధ్యక్షులు ద్యావరిశెట్టి గంగాధర్, సాహిత్య,క్రీడల విభాగ ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర, సాంస్కృతిక శాఖ ఉపాధ్యక్షులు వేముల మనోహర్, సంయుక్త కార్యదర్శులు యెలిగేటి రాజ్‌కుమార్, పిట్ల బాలక్రిష్ణ, మహిళాశాఖ అధ్యక్షురాలు మేఘమాల, పీఆర్వో కటుకం గణేశ్, కార్యవర్గ సభ్యులు గాలి మురళీధర్, గంజి గోవర్ధన్, డా॥దంతాల పురుషోత్తం, బోగా సదానంద్, వాసాల గంగాధర్, కళ్యాణపు రవీందర్, తదితరులతో పాటు భారీ సంఖ్యలో జనం పాల్గొన్నారు.


భవ్యంగా పూలమాలలతో అలంకరించిన ప్రత్యేక వాహనంపై వినాయకుడిని తరలించారు. మేళతాళాలతో, టపాకాయలు పేల్చుతూ, నృత్యాలు చేస్తూ సభ్యులు వినాయకుడికి వీడ్కోలు పలికారు. రాత్రి 12 గంటల ప్రాంతంలో వినాయ విగ్రహాన్ని అరేబియా సముద్రంలో నిమజ్జనం చేశారు.

---

## జరిగిన కార్యక్రమాలు

**సామూహిక సత్యనారాయణ వ్రతం**

**తేది: 19.09.2015**







ఆంధ్రమహాసభ ప్రాంగణంలో నెలకొన్న శ్రీ వెంకటేశ్వర పూజా మందిరం ట్రస్ట్, ఆంధ్రమహాసభ సంయుక్త అధ్వర్యంలో తేది: 19.9.2015 నాడు పగలు 4 గంటలకు 'సామూహిక సత్యనారాయణ వ్రత' కార్యక్రమాన్ని నిర్వహించారు.

వేద పండితులు తాడూరు మోహన్ గారి మంత్రోచ్ఛారణ, శ్రీ సత్యనారాయణ స్వామి మహిమలను తెలిపే కథాపఠనం

ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పూజా మందిరానికి చెందిన ఎఎస్ఆర్ కృష్ణప్రసాద్ దంపతులు, ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ దంపతులు, పూజామందిరం చైర్మెన్ ఎస్వీ రామారావు దంపతులు, మహాసభ కార్యవర్గ సభ్యులు డా॥దంతాల పురుషోత్తం దంపతులు, కళ్యాణపు రవీందర్ దంపతులు పూజాపీఠాలపై ఆసీనులయ్యారు.




పూజానంతరం ఆల్ ఇండియా రేడియోకు చెందిన ప్రముఖ గాయకురాలు రాజ్యలక్ష్మీ గారు నిర్వహించిన భక్తిపాటల కార్యక్రమం ఆహుతులందరినీ అలరించింది. పరిసరాలన్నీ భక్తిమయం చెందాయి. ఎంతో భక్తి శ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించిన ఈ 'సామూహిక సత్యనారాయణ వ్రతాని'కి ఆంధ్రమహాసభ అధ్యక్షులు సంగం ఏక్‌నాథ్ దంపతులు, ధర్మకర్తల మండలి చైర్మెన్ పోతు రాజారాం, కార్యదర్శి అనుమల్ల రమేష్, పరిపాలనా శాఖ ఉపాధ్యక్షులు ద్యావరిశెట్టి గంగాధర్, సాంస్కృతిక శాఖ ఉపాధ్యక్షులు వేముల మనోహర్, కోశాధికారి బడుగు విశ్వనాథ్, కార్యవర్గ సభ్యులు వాసాల గంగాధర్, పూజా మందిరానికి చెందిన కేఎస్ఆర్ మూర్తి తదితరులతో పాటు ప్రముఖులైన కొత్తపల్లి రమేశ్‌బాబు, ఎల్వీ రావు, శివరామకృష్ణ, ఎసెస్వీ ప్రసాద్, రాపెల్లి పరమేశ్వర్, ఓ.సుబ్రహ్మణ్యం, తలకొక్కుల గంగాధర్, మహిళాశాఖకు చెందిన మేఘమాల, బాలామణి, కార్యవర్గ సభ్యులెందరో హాజరయ్యారు.

---

**జరిగిన కార్యక్రమాలు**

## అన్నమయ్య కీర్తనలు / ఎన్నీల ముచ్చట్లు

**తేది: 28.09.2015**








సోమవారం అంటే 28.9.2015 నాడు సాయంత్రం ఆంధ్రమహాసభ సభాప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమాలు సభికుల్ని అలరించాయి.

మహాసభకు చెందిన సాంస్కృతిక, సాహిత్య విభాగ సంయుక్త అధ్వర్యంలో ముందుగా డా॥గిరిజా శేషమాంబ ఆలపించిన అన్నమయ్య, త్యాగరాజ కీర్తనలు సభలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని కలిగించాయి. తొలుత వినాయక ప్రార్థనతో ప్రారంభించి, 'మరుగేలరా...' తదితర త్యాగరాజ, 'కొండలలో నెలకొన్న కోనేటి రాయడు..' 'పలుకే బంగారమాయెనా..' లాంటి అన్నమయ్య కీర్తనలతో సభాసదుల్ని మంత్రముగ్ధుల్ని కావించారు.

తరువాత జరిగిన ఎన్నీల ముచ్చట్లు కార్యక్రమంలో గట్టు నర్సయ్య, రాంపెల్లి నారాయణ పాడిన పాటలు మన్ననలు పొందాయి. తురగా జయశ్యామల, బడుగు విశ్వనాథ్, ఓ. సుబ్రహ్మణ్యం ఈ ఎన్నీల ముచ్చట్లలో సాహితీ ముచ్చట్లు చెప్పారు. భీవండికి చెందిన వడ్డేపల్లి అనూష, ఏవీ అనంతరామ్, గుర్రపు కిషన్, నాగెళ్ళ దేవానంద్, గుర్రం శ్రీనివాస్, గుండారి శ్రీనివాస్, తదితరులు తమ కవితల్ని వినిపించారు.




సాహిత్య విభాగ ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర మహాకవి గుఱ్ఱం జాషువా జయంతి సందర్భంగా ఆయన గురించి, ఆయన రాసిన గబ్బిలం కవితా ఖండిక గురించి ప్రసంగించారు.

తొలుత ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ సభకు స్వాగతం పలికారు. గాయని గిరిజా శేషమాంబ, అధ్యక్షులు సంగం ఏక్‌నాథ్, ధర్మకర్తల మండలి చైర్మెన్ పోతు రాజారాం, పూజా మందిరం ట్రస్ట్ సెక్రెటరీ ఎస్వీరామారావు, ఉపాధ్యక్షులు వేముల మనోహర్ చేతుల మీదుగా జ్యోతిప్రజ్వలన నిర్వహించారు.

ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మెన్ పోతు రాజారాం మాట్లాడుతూ, 'సాహితీకార్యక్రమాలను ఆదరించాలనీ, సాహిత్యం వల్లనే సమాజం గుర్తింపబడుతుందనీ, మహాసభ కార్యవర్గంలో ఉన్న 24 మంది సభ్యులు ప్రతి ఒక్కరు ఒక స్నేహితుడిని తీసుకొచ్చినా దాదాపు యాభై మంది ప్రేక్షకులు అవుతారనీ, మున్ముందు జరుగబోయే కార్యక్రమాల్లో కార్యవర్గ సభ్యులు తప్పకుండా పాల్గొనాలనీ..' పిలుపునిచ్చారు.


ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి కార్యదర్శి అనుమల్ల రమేశ్, మహాసభ కోశాధికారి బడుగు విశ్వనాథ్, సంయుక్త కార్యదర్శి యెలిగేటి రాజ్‌కుమార్, సభ్యులు గంజి గోవర్ధన్, మహిళాశాఖ అధ్యక్షురాలు మేఘమాల, కార్యదర్శి బాలామణి తదితరులు పాల్గొన్నారు. మహాసభ నిర్వాహకులు గాయని గిరిజా శేషమాంబను, వాద్యకారుల్ని ఘనంగా సన్మానించారు. సాహితీ విభాగ సంయుక్త కార్యదర్శి పిట్ల బాలక్రిష్ణ వందన సమర్పణ చేశారు.

---

**జరిగిన కార్యక్రమాలు**

## దసరా సంబరాలు

**తేది: 17.10.2015**





ఆంధ్రమహాసభకు చెందిన మహిళాశాఖ అధ్వర్యంలో దసరా సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సంబరాలలో మహిళలంతా కలిసి బొమ్మల కొలువు, కోలాటాలు లాంటివి ఎంతో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం దసర సంబరా లలో బతుకమ్మను సాంకేతికంగా ఆడుతున్నప్పటికీ, ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నేపథ్యంలో బతుకమ్మను సాంప్ర దాయబద్ధంగా, పూర్తి భక్తిశ్రద్ధలతో మహిళాశాఖకు చెందిన ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణ ప్రాంత మహిళలంతా కలిసి ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. విచ్చేసిన మహిలందరికీ బొడ్డుపల్లి కమలాదేవి పేరు మీద పసుపు కుంకుమలను ప్రదానం చేశారు.

ఈ సంబరాలలో మహిళాశాఖ అధ్యక్షురాలు ఎమ్.మేఘమాల, కార్యదర్శి జి.బాలామణి, ఉపాధ్యక్షురాలు బెహరా లలిత, సంయుక్త కార్యదర్శి టి.కరుణశ్రీ, కార్యవర్గ సభ్యులు శ్యామలా రామ్మోహన్, కె.రత్న కుమారి, టి.అపరాజిత, విజయలక్ష్మీ, అనిత చెట్టి, తురగా జయశ్యామల, టి.కమలాకుమారి తదితరులెందరో పాల్గొన్నారు. దసరా సంబరాలు విజయవంతం కావడం పట్ల మహిళాశాఖ సంతోషాన్ని వ్యక్తం చేశారు.


సమస్త తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక
దీపావళి శుభాకాంక్షలు
భవదీయుడు,
వాసాల శ్రీహరి (వంశీ)
అధ్యక్షులు
పద్మశాలి సమాజ సుధారక మండలి, వర్లీ


PADMASHALI GRADUATES & STUDENTS ASSOCIATION (PGSA) (Regd.)
- Networking padmashali's around the world for Community Development -
పద్మశాలి గ్రాడ్యుయేట్స్ & స్టుడెంట్స్ అసోసియేషన్ (పి.జి.ఎస్.ఎ.) (రిజిస్టర్డ్)
पद्मशाली ग्रेड्युयेट्स & स्टुडेन्ट्स असोसियेशन (पी.जी.एस.ए) (रजी.)
Society Regd. No. MAH/Mum./980/2001/G.B.B.S.D. Dtd. 2-8-2001 Public Trust Regd. No. F-23364 Dtd. 6-11-2001.
Regd. Add.: 14-A, Mastan Manzil, 127-ABC, D. Phalke Road, Dadar, Mumbai - 400 014.
Admin. Add.: New BDD Chawl No.15B, Room No. 10, M.J.Phule Road, Naigaon, Dadar, Mumbai - 400 014.
www.padmashali.org
PGSA
Estd. 2001
మీకు, మీ కుటుంబ సభ్యులకు
దీపావళి మరియు నూతన సంవత్సర
శుభాకాంక్షలు
గంజి గోవర్ధన్
అధ్యక్షులు
మహేశ్వరం చంద్రశేఖర్
ప్రధాన కార్యదర్శి
దొంత శ్రీనివాస్
ఆర్గనైజింగ్ సెక్రెటరి
గంజి హరిగోవింద్
కోశాధికారి

**జరిగిన కార్యక్రమాలు**

# ఎన్నీల ముచ్చట్లు

**తేది: 28.10.2015**





ముంబైలో తెలుగు సాహిత్యానికి తగిన ప్రోత్సాహం ఇచ్చేందుకు ప్రతి నెల నిండు పౌర్ణమినాడు ఎన్నీల ముచ్చట్లు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం సాహితీప్రియులందరికీ తెలిసిందే..! అదే సాంప్రదాయాన్ని పాటిస్తూ అక్టోబర్ 28 నాడు విశాల ఆకాశం క్రింద, ఆంధ్రమహాసభ టెర్రస్ మీద పండు వెన్నెల్లో ఎన్నీల ముచ్చట్లు నిర్వహించారు. ఎలాంటి విద్యుత్ వెలుగులు లేకుండా చందమామ చల్లని చూపుల వెల్లువలో నిర్వహించిన ఈ కార్యక్రమం సాహితీవేత్తలను, అభిమానులను అలరించింది.

ముందుగా ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ ఎన్నీల ముచ్చట్ల కార్యక్రమానికి స్వాగతం పలికారు. సాహిత్య, క్రీడా విభాగ ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ, 'ఎన్నీల ముచ్చట్లు..' అంటే కేవలం కవి సమ్మేళనం కాదనీ, సాహిత్యం, సమాజం గురించి ముచ్చటించడం కూడా అందులో ఒక భాగమని..' అన్నారు. తొలుత ప్రముఖ పాత్రికేయులు గుండారి శ్రీనివాస్ ముంబై తెలుగువారిలో చెలరేగుతున్న కుల దురభిమానం పై ఒక కవిత వినిపించడం చర్చనీయాంశం అయింది. ఇదే అంశం పై కార్యక్రమంలో తీవ్రమైన చర్చలు జరిగాయి. పాల్గొన్న కవులు, అభిమానులు కులాల గురించి తమతమ అభిప్రాయాల్ని నిక్కచ్చిగా వెలిబుచ్చారు. ముంబై లాంటి వలస వచ్చిన ప్రాంతంలో కులాభిమానం ఉంటే తప్పులేదు కానీ కులాల మధ్య చిచ్చురేపే ప్రయత్నం మంచిది కాదనీ, ముంబైలో తెలుగువారంతా కులాలకు, ప్రాంతాలకు అతీతంగా ఐక్యంగా ఉన్నప్పుడే మనుగడ సాధ్యం అవుతుందని వక్తలంతా ముక్తకంఠంతో అభిప్రాయపడ్డారు.

చివరగా, ధర్మకర్తల మండలి చైర్మెన్ చర్చకు ముగింపు పలుకుతూ, 'ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో ముంబైకి చెందిన కొందరు ప్రముఖులు అనవసరంగా తెలుగువారిలో కులాల కుంపటి రగిలించేందుకు ప్రయత్నిస్తున్నారనీ, ఇది మంచి సంప్రదాయం కాదనీ, ఎవరు ఏ కులానికి చెందిన వారైనప్పటికీ, ఎన్ని కుల సంఘాలు ఉన్నప్పటికీ, తెలుగు వారు అనే అంశంపై మాత్రం ఒక్కటిగా నిలవాలనీ..' పిలుపునిచ్చారు.

అధ్యక్షులు సంగం ఏక్‌నాథ్ మాట్లాడుతూ, 'ముంబైలో తెలుగువారి ఐక్యతకు మహాసభ ఎంతో కృషి చేసిందనీ, భవిష్యత్తులో కూడా తెలుగువారి సంక్షేమం కోసం మహాసభ తన పరిధిలో తమ సేవల్ని కొనసాగిస్తామనీ..' అన్నారు.

ఈ ఎన్నీల ముచ్చట్ల కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్, పరిపాలనా శాఖ సంయుక్త కార్యదర్శి యెలిగేటి రాజ్‌కుమార్, సాహిత్య విభాగ సంయుక్త కార్యదర్శి పిట్ల బాలక్రిష్ణ, సాహిత్యాభిమాని నీరటి భూమన్న, మహేశ్వరం చంద్రశేఖర్ తదితరులు ప్రసంగించారు.




గాజుల నర్సారెడ్డి ఒక మంచి పాటతో కార్యక్రమాన్ని ఉత్తేజపరిచారు. ఏవీ అనంతరామ్, అక్కినపెల్లి దుర్గేశ్, గొండ్యాల రమేశ్, గుర్రం బాలరాజు, నాగెళ్ళ దేవానంద్, యెల్ది సుదర్శన్ పద్మశాలి, గుర్రం శ్రీనివాస్ తదితరులు తమ కవితల్ని వినిపించారు. ఎంతో ఆహ్లాదకరంగా సాగిన ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు గంజి గోవర్ధన్, బోగా సదానంద్, వాసాల గంగాధర్, ఫోటోగ్రాఫర్ పిట్ల రాము తదితరులు పాల్గొన్నారు. సంయుక్త కార్యదర్శి పిట్ల బాలక్రిష్ణ వందన సమర్పణ గావించారు.

జరిగిన కార్యక్రమాలు

## క్యారం పోటీలు

**తేది: 31.10.2015 నుండి 02.11.2015 వరకు**





గత తొమ్మిది దశాబ్దాలుగా ఆంధ్రమహాసభ ముంబై మహానగరంలో తెలుగు భాషా, సాహితీ, సంస్కృతి, కళలతో పాటు క్రీడలకు కూడా తగినంత ప్రాధాన్యత ఇస్తున్న విషయం అందరికీ తెలిసిందే.. గతంలో కూడా క్రికెట్, వాలీబాల్, క్యారం, బ్యాడ్మింటన్ లాంటి ఆటల పోటీలు నిర్వహించే క్రీడారంగానికి తనవంతు సేవలు అందిస్తున్నారు.

అదే కోవలో, ఆంధ్రమహాసభకు చెందిన సాహిత్య, క్రీడా విభాగం, ముంబై జిల్లా క్యారం అసోషియేషన్‌తో కలిసి సంయుక్తంగా అక్టోబర్ 1 నుండి నవంబర్ 2వ తేదీ వరకు క్యారం ఆటల పోటీలు నిర్వహించారు. అక్టోబర్ 31 నాడు ఈ పోటీల ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి ఆదాయపు శాఖలో డిప్యూటి డైరెక్టర్ (పరిశోధన)గా విధులు నిర్వహిస్తున్న ఐఆర్ఎస్ అధికారి డా॥ కె.రామ్‌గోపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి పోటీలకు శ్రీకారం చుట్టారు.

మూడు రోజుల పాటు ఈ పోటీలు ఘనంగా జరిగాయి. పురుషులతో పాటు మహిళల కోసం ప్రత్యేక పోటీలు నిర్వహించారు. పురుషుల విభాగంలో 176 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. మహిళా విభాగంలో 19 మంది పాల్గొన్నారు. ఎంతో ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోటీలు ముంబై క్యారం క్రీడాకారుల్లో స్ఫూర్తిని నింపాయి

నవంబర్ 2 నాడు జరిగిన అంతిమ పోటీల్లో పురుషుల విభాగంలో పంకజ్ పవార్ విజేతగా నిలిచారు. అశోక్ గౌర్ ఉపవిజేతగా గెలుపొందారు. మహిళా విభాగంలో అయేషా మహ్మద్ ప్రథమ స్థానంలో నిలవగా శిల్పా పాల్నీకర్ ఉపవిజేతగా గెలుపొందారు.

పురుషుల విభాగంలో ప్రీ క్వార్టర్ ఫైనలిస్టులుగా వికాస్ ధారియా, నాగ్‌సేన్ ఎటంబే, సుహాస్ పోమేండ్కర్, అక్షయ్ కాంబ్లే, దిలీప్ కాలే, జనార్ధన్ దావన్‌పెల్లి (తెలుగు వ్యక్తి), వివేక్ భారతి, గిరీష్ తాంబే, క్వార్టర్ ఫైనలిస్టులుగా ఫైజాన్ అన్సారీ, రాహుల్ సోలంకీ, మనోజ్ కాంబ్లీ, యోగేశ్ దోంగ్డే, సెమీ ఫైనలిస్టులుగా మహ్మద్ సాజిద్, భరత్ కోహ్లీ గెలుపొందారు.





మహిళా విభాగంలో క్వార్టర్ ఫైనలిస్టులుగా సమిధా జాదవ్, అనుపమ కేదార్, శైలా జాదవ్, నీలం ఘోడ్కే, సెమీ ఫైనలిస్టులుగా ఊర్మిళా శెడ్గే, ప్రీతీ కేడేకర్ గెలుపొందారు.

ఈ ఆటల పోటీలకు అరవింద్ నార్కర్ రెఫ్రీగా వ్యవహరించారు. ముంబై జిల్లా క్యారం అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి యతిన్ ఠాకూర్, రాష్ట్ర స్థాయి క్యారం అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి అరుణ్ కేదార్ పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీలకు పలువురు క్యారం అసోషియేషన్ పదాధికారులతో పాటు మహాసభ కార్యవర్గం ఎంతో సహకరించారు.

ఈ ఆటల పోటీల ముగింపు సమావేశం కూడా ఘనంగా నిర్వహించారు. ముగింపు సమావేశానికి ఆంధ్రమహాసభ ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ స్వాగతం పలికారు. వేదికపై ప్రధాన కార్యదర్శితో పాటు అధ్యక్షులు సంగం ఏక్‌నాథ్, ధర్మకర్తల మండలి చైర్మెన్ పోతు రాజారాం, కార్యదర్శి అనుమల్ల రమేశ్, సాహిత్య, క్రీడా విభాగ ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర,









పరిపాలనా శాఖ ఉపాధ్యక్షులు ద్యావరిశెట్టి గంగాధర్, కోశాధికారి బడుగు విశ్వనాథ్, యతిన్ ఠాకూర్, అరుణ్ కేదార్ ఆసీనులయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రమహాసభ తరపున యతిన్ ఠాకూర్, అరుణ్ కేదార్‌లను ఘనంగా సన్మానించారు.

అధ్యక్షులు సంగం ఏక్‌నాథ్, ధర్మకర్తల మండలి చైర్మెన్ పోతు రాజారాం తమ ప్రసంగంలో 'మహాసభ తరపున మరిన్ని క్రీడా పోటీలు నిర్వహించి క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం కలిగిస్తామనీ హామీ ఇచ్చారు. తరువాత విజేతలందరికీ మహాసభ తరపున నగదు బహుమతితో పాటు పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. పురుషుల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన క్రీడాకారునికి 16వేల రూపాయలు, ఉపవిజేతకు 8 వేల రూపాయలు, మహిళా విభాగంలో ప్రథమ విజేతకు 6వేల రూపాయలు, ఉపవిజేతకు మూడు వేల రూపాయలు నగదు పురస్కారాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో మహాసభ కార్యవర్గ సభ్యులు గంజి గోవర్ధన్, మచ్చ సుజాత, బోగా సదానంద్, వాసాల గంగాధర్, కళ్యాణపు రవీందర్, పొన్న శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు.







## Gangadhar Pillamarapu

CM Club, MDRT(USA), & Empowered Agent

**Mob: 9004039150 / 9322218929**

Email - pginvestus@yahoo.com Tel.: 022-24913408

PG INVESTMENT SHOP

# I Can Help You !

☑ **Select your long time pending issues**

- ☐ Your Insurance policy Lapsed/ Surrender/ Maturity/Loan/ any Corrections
- ☐ Any Mediclaim issues Cashless/ Reimbursement/ Portability
- ☐ Insurance for Two & Four Wheelers
- ☐ Looking for New Passport or Renewal for Assistance
- ☐ Income Tax Filing Returns Employee/ Business
- ☐ New Pancard or Correction in Pan details etc.,
- ☐ Mutual Fund Redumption/ New Investment
- ☐ Any other requirement : Insurance, Investments & Tax related

## *Offering Insurance & Investment Solutions*

| | | | |
|---|---|---|---|
| Two & Four Wheeler | STAR | HDFC DEPOSITS | LIC Jeevan Rakshak |
| Insurance Cover | Take Care of Your Family Health | Safe, Secured, High Interest | Aam Aadhami Policy |
| LIC Jeevan Anand | SHRIRAM CHITS |  | Mutual Funds A Better way of Investment |
| Jindagi Ke Saath Bhi, Jindagi Ke Baad Bhi.. | Chit Funds FD, Business Loans Life Insurance | New & Renewal Passport Assistance | Mutual Funds SIP & Lumpsum |

Advt

## మీకు తెలుసు కదా..!

మహాసభ అంటే కేవలం మనోరంజక కార్యక్రమాలు, కాలక్షేపాలే కావనీ, తెలుగు సాహితీ సంస్కృతులు పరిరక్షణ కేంద్రమనీ, తెలుగు ఐక్యతకు ప్రతీక అని **మీకు తెలుసు కదా..!** అంతేకాదండీ..! ఇంకా ఉన్నాయి..

### మీ భక్తి ప్రవృత్తుల కోసం..



మహాసభ ప్రాంగంణంలోనే శ్రీ వెంకటేశ్వర దేవాలయం ఉంది. నిత్యపూజలతో కళకళలాడే ఆ స్వామివారిని దర్శించుకుంటే ఏ ఆపదలు రావనీ, ఆపదమొక్కుల వాడి ఆశీస్సులు అందరికీ అందుతాయనీ **మీకు తెలుసు కదా..!** అయితే ఇంకేం..? రండి..! సకుటుంబ సపరివారంగా మహాసభలో కొలువై ఉన్న ఏడుకొండలవాడిని దర్శించుకుని పాపపరిహారం పొందడమే కాకుండా మోక్షమార్గాన్ని సులభతరం చేసుకొండి..!

### మీ ఆరోగ్యం కోసం..



**'ఆరోగ్యమే మహాభాగ్యం'** అన్నారు పెద్దలు..మరి ఆరోగ్యం బాగుండాలంటే దేహం చురుకుగా ఉండాలి. దేహం ఆరోగ్యవంతంగా ఉంటే ఆలోచనలు నాణ్యంగా ఉంటాయి. మంచి ఆలోచనల కోసం, గొప్ప జీవితం కోసం దేహారోగ్యం ఎంతో అవసరం. దేహారోగ్యం కోసం మహాసభలో ఉచిత యోగా క్లాసెస్‌తో పాటు జింఖానాలో వ్యాయామ పరికరాలెన్నో ఉన్నాయి. ప్రతి ఉదయం మీరు జింఖానాకు వచ్చి వ్యాయామం చేసి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఆటలు ఆడుకోవచ్చు.. ఆనందం పంచుకోవచ్చు.. ఇవన్నీ **మీకు తెలుసు కదా..!**

### మీ విజ్ఞానం కోసం..



**పుస్తకం హస్త భూషణం** అన్నారు కదండీ..! అంతేకాదు.. పుస్తకాలు లేని ఇల్లు స్మశానంతో సమానమని కూడా అన్నారు. పుస్తకం మనిషి మస్తిష్కానికి ఎరువులాంటిది. అలాంటి విజ్ఞానజ్యోతుల్ని వెలిగించి పెంచే దాదాపు 8 వేల అమూల్యమైన గ్రంథాలెన్నో ఆంధ్రమహాసభలోని శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు గ్రంథాలయంలో మీ కోసం ఎదురుచూస్తున్నాయనీ **మీకు తెలుసు కదా..!**


### మీ సంస్కృతి కోసం..



కళలు మన సంస్కృతికి తాళపు చెవులు. కళలు ఒక జాతికి ధృవీకరణ పత్రాలు. నాట్యం, గానం, సంగీతం, సాహిత్యం అన్నీ కూడా మనిషిలోని చీకటి తెరల్ని తొలగించి, వెలుగు కిరణాలకు స్వాగతం పలికే దీపదారులు. మహాసభలో వివిధ నాట్య రీతుల్ని నేర్పించే తరగతులు నిర్వహిస్తున్న విషయం **మీకు తెలుసు కదా..!**

**వీటితోపాటు ప్రతి నెలా విజ్ఞానపరం, వినోద, ధార్మిక కార్యక్రమాలు, ఆరోగ్యశిబిరాలు, కౌన్సిలింగ్ ప్రోగ్రాములు రెగ్యులర్‌గా జరుగుతాయి. దర్పణంలో కార్యక్రమాల వివరాలు తెలుసుకొండి.. రండి..! ఆంధ్రమహాసభ మనది.. మనందరిది..! కార్యక్రమాల్ని విజయవంతం చేద్దాం..! మన స్వాభిమానాన్ని పెంచుకొందాం..!! ఇది మీకు తెలుసు కదా...!!**

# గోలకొండ కవుల సంచిక



- డా॥ ద్వానా శాస్త్రి

ఇదొక విశిష్ట, విలక్షణ, విశేష కవితా సంకలనం. సంకలన కర్త, గోలకొండ కవితా సంపాదకులు, ఆంధ్రుల సాంఘిక చరిత్ర రచయిత, తెలంగాణ వైతాళికులు, ఆత్మవిశ్వాసానికి, స్వాభిమానానికి ప్రతీక ... **సురవరం ప్రతాపరెడ్డిగారు..**

అది 1943వ సంవత్సరం. తెలంగాణ చరిత్రలో మరువరాని సంవత్సరం. గోల కొండ ముద్రణాలయ ంలో ఈ సంచిక ముద్రించబడింది. ఇది ఆత్మకూరు సంస్థానంలోని రాణి గారికి, సవైరాణి భాగ్యలక్ష్మమ్మ బహద్దూర్ వారి కి అంకితం ఇవ్వబడింది. దీనికి నవహా కరించినవారు ఆత్మకూరు సంస్థానాధిపతి శ్రీ సవై రాజాశ్రీ రామ భూపాలరావు బహద్దూర్ గారు.



**'నిజాం రాష్ట్రంలో ఆంధ్ర కవులు పూజ్యులు..' అంటూ గోలకొండ పత్రిక 9వ సంవత్సరాది సంచికలో 'ఆధునిక భావకవిత్వ తత్వము' అను శీర్షిక గల వ్యాసము నందు శ్రీ ముడుంబై వేంకట రాఘవాచార్యులు, బిఏ, బిఇడి. గారు నుడువుట అసమాన్యంగా గనబడెను. ఇట్టి విద్దూరపు అభిప్రాయములు నిజాం రాష్ట్రంలోని యాంధ్రుల గూర్చి పలుమారు వినుట తటస్థించినది..'** అనే వేదన సురవరం వారికి కలిగింది.

**'కవిలేని దేశమరణ్యము... కవిలేని జాతి యనాగరిక సంఘము'** అంటూ పైవారి భ్రమలు తొలిగించడానికి తెలంగాణలోని అప్పటి కవుల కవితల్ని సేకరించి **గోలకొండ కవుల సంచిక**గా ప్రచురించారు.

2009లో తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత గారు దీన్ని ప్రచురించి అందుబాటులోకి తెచ్చారు.

**'గోలకొండ కవుల కుసుమముల్ సమకూర్చి**
**దండగ్రుచ్చె మా ప్రతాపరెడ్డి**
**అందు తావులీనునలరు సమర్పింప**
**బడయమైతిమకట భాగ్యరేఖ...'** అంటూ గోలకొండ కవుల సంచిక పై శేషాద్రి రమణ కవులు ప్రస్తుతి పద్యాలు రాశారు. సౌకర్యాలు, సాధనాలు లేని రోజుల్లోనే సురవరం వారు 354 మంది కవులున్నారనీ ప్రామాణికంగా ప్రకటించడం, విశేషాలోకెల్లా విశేషం. పదకొండు వందల పద్యాలకు పైగా ప్రచురించడం, ఆనాడే తెలంగాణాలో ఏడుగురు కవయిత్రులు న్నారనీ ఉదహరించడం సురవరం వారి పరిశోధనాతత్పరతకి చిహ్నం. ఇంకా లోతులకు వెళ్ళి కులాలవారీగా కవుల పట్టిక కూడా ఇచ్చారు. జిల్లాల వారీగా ఇచ్చారు. బ్రహ్మణ కవులు ఎక్కువని తెలుస్తుంది. అట్టడుగు వర్గాల, మైనారిటీ వర్గాల కవులు పదకొండుకు పైగా ఉన్నారు. కవులు పంపిన పద్యాలన్నీ అచ్చువేయకుండా సంపాదక బాధ్యత ల్ని నిర్వహిస్తూ, కొన్ని పద్యాలను తగ్గించి, మరికొన్నింటిని వదిలేసి, తమ ఉద్దేశానికి అనుగుణంగా ప్రచురించడం ప్రశంసనీయం.

కవితా సంకలనాల సంపాదకులు ఈ గుణం పాటించాల్సి ఉందని మనకి చెప్పినట్లయింది. కొంత మంది కవుల ఛాయా చిత్రాలను చివరలో నమ్మకం కలిగేలా కవుల వివరాలు ఇచ్చారు ప్రతాపరెడ్డిగారు. పద్యాలను స్తోత్రములు, మహాపురుష ప్రశంస, శృంగారము, హితోపదేశము, సంకీర్ణము అంటూ విషయ విభాగం చేయడం గమనార్హం.

పొన్నెగంటి తెలగన రాసిన తొలి అచ్చ తెలుగు కావ్యం పుట్టిన తెలంగాణ నుంచి పట్టెము పాపకవి గారు,

**'కొమరు వీనులకంటి గమిగాడు మెత్తగా**
**నత్తమిల్లిన మేటి సత్తివేల్ప**
**నెట్టనపోలిదండ్ల పొట్ట క్రొవ్వడి గినిప**
**జుట్టు కైదువు బట్టు దిట్టవేల్ప...'** అంటూ అచ్చ తెలుగులో సీసపద్యం రాయడం తెలుసుకొంటాం.

జమలాపురం వేంకట రామారావుగారు రామరాజు భూషణుడి శైలిలో వేంకటేశ్వరస్తుతి పద్యాలు రాశారు.

**'శరముతో శితధరాధరముతో శ్వేతకం**
**ధరముతో రాజకంధరము తోడ**
**హిమముతో శారదాగమముతో తృణశూన్య**
**సుమముతో సంతానద్రుమము తోడ...'**

శ్రీ కో.క. అణ్ణన్ సంపత్కుమారాచార్యులు జటప్రోలు సంస్థానంలోని కొల్లాపురానికి చెందిన వారు. శతక కవి. వీరు...,

**'ఎవ్వాని శకమందు హిందూ మతంబున**
**జాతీయ వైరముల్ సక్కబడియె**
**ఎవ్వాని శకమందు హిందూ మతంబున**
**నర విక్రయము గూడనురుమడియె...'** అంటూ ఛత్రపతి శివాజీ ప్రశంస చేశారు.

రెవరెండ్ యం.వై. జీవరత్నంగారు ఏసుక్రీస్తుపై రాసిన అయిదు పద్యాలు ప్రచురించారంటే సురవరం వారి విశాల హృదయం అవగతమవుతుంది. ఒక్క పద్యం....,

**'నిరతము నీ దయ బడయుచు**
**పరమ కృపాలబ్ధ విభవ భాగ్యాత్ముడగాన్**
**శరణంటిని భవభయ హర**
**కరుణించవె యేసు దేవ! కలుషాత్మునునున్...'**

శ్రీమతి రువీఖ్ఖాన్ పేట రత్నమ్మ గారు 'సంసారి తరణము' అంటూ మూడు 'కందాలు' రాసి హితోపదేశమిచ్చారు. ఈమె పద్యంలో ఒకనాటి వలపలగిలక ('ర'కు బదులుగా) ఉండడం విశేషం...,

**'పలుమరు సంసారంబను**
**వలలో బడి పక్షి విధము వాపోవుచు బల్**
**కలహములు పూని యమబా**
**టలు పట్టిరి జనులు వేంకటాద్రి దిహొరా...'**

ఋతువర్ణనలు, దీనకర్షక, గొల్లకుల వర్ణనలు, మాతృభాషావైభవము, అధునాతన విద్యార్థి వంటివి సరేకానీ అనాడే కోదాటి రామకృష్ణారావు గారు (బిఏ)...

**'త్రుంచినాడవు కఠిన! నా దోషమేమి?**
**విడువలేవె, జీవంబుల వీడు వరకు...'** అంటూ 'సుమ విలాపము' రాయడం విశేషం గదా..!

అనుముల వేంకట సుబ్రహ్మణ్య శర్మగారి శిష్యులు వ్యాపర్ల మహబూబా అలీ అనే ముస్లిం కవి పద్యాలు రాస్తుంటే ఎవరో ఆక్షేపించారట. ఈయన బాధతో పలికిన పద్యమిది...,

**'తురక కులజుం దాంధ్రం**
**బెరిగి సశాస్త్రంబు గాగ నింపుగ కవితన్**
**ధరణి రచింపగలేడని**
**పరిహాసము చేయ మీకు పాడియయార్యా...!**

**సురవరం ప్రతాపరెడ్డి** గారు తెలంగాణ కవుల్ని వెలుగులోకి తెచ్చి అసామాన్యమైన కృషి చేశారు. ఇప్పుడు ఈ సంచికలోని కవులు గుట్టుల్ని పరిశోధించి వారి రచనల్ని మరింత ప్రకాశవంతం చేయాల్సి ఉంది.

**(డా॥ ద్వానా శాస్త్రిగారి 'తెలంగాణ సాహిత్య రత్నాల వీణ' నుండి...)**


## ప్రత్యేకం

ఆంధ్రమహాసభలో వసతి కోసం వచ్చే తెలుగు పాత్రికేయులకు ప్రత్యేక రాయితీలను ప్రకటించారు.

ఇహనుండి ముంబయి పర్యటను వచ్చి ఆంధ్రమహాసభలో విడిది చేసే ప్రతి తెలుగు పాత్రికేయుడికి అద్దెలో 25 శాతం ప్రత్యేక రాయితీలను ఇస్తామని ప్రకటించారు. గత నెలలో ఆంధ్రమహాసభ కార్యవర్గ సమావేశంలో ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది. సాక్షి పత్రికకు చెందిన పాత్రికేయులు గుండారి శ్రీనివాస్ చేసిన ప్రతిపాదనను సాహిత్యవిభాగ ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర సమావేశంలో లేవనెత్తారు.

అధ్యక్షులు సంగం ఏక్‌నాథ్‌గారి చొరవతో సమావేశంలో ఈ అంశాన్ని ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్, పరిపాలనా శాఖ ఉపాధ్యక్షులు ద్యావరిశెట్టి గంగాధర్, సాంస్కృతిక శాఖ ఉపాధ్యక్షులు వేముల మనోహర్, కోశాధికారి బడుగు విశ్వనాథ్, సంయుక్త కార్యదర్శులు యెలిగేటి రాజ్‌కుమార్, పిట్ల బాలకృష్ణ, పీఆర్వో కటుకం గణేశ్, మహిళాశాఖ అధ్యక్షురాలు మేఘమాల తదితరులు పాల్గొన్నారు.


Consulting Orthotist & Prosthetist
Dantala P. S. : 9821122034
Estd : 1988
DISSCO
Shree siddhi surgicals
PROSTHETIC & ORTHOTIC CENTRES
(SPECIALISTS IN DIABETIC FOOTWEAR)
Below Knee Aftificial Limb
Cutches Axilla / Elbow
Cervical Collar for Neck Pain
Wheel Chair & Walking Aids
Back Brace for Vertebral Extension
Vericose Vein Stockings
Below Elbow Artificial Hand
Back Pain belt For Lumbar Pain
Diabetic Shoes & Sandles
Computerised Foot Scanning & Foot Scanners from USA
HEAD OFFICE :
2-9/A, Merwanji Building, Gr. Floor, Opp. K.E.M. Hospital
Gate No. 4, D.C. Road, Parel, Mumbai - 400 012
Tel.: 2412 1729 / 2410 1097 / Telefax : 2415 0097
BRANCH OFFICE :
22/201, Anand Bhuvan, Gr. Floor, T.H. Kataria Marg,
Shobha Hotel Lane, Near Hinduja Hospital Bus Stop,
Mahim (W), Mumbai - 400 016
Tel.: 2446 1090 / 2444 0379
20 Years in the Service of Disabled
Advt
Website : www.sssurgicals.com / E-mail : sales@sssurgicals.com

# మనం చాలా గ్రేట్ గురూ..!



– సంగెవేని రవీంద్ర

‘దేశం లో సుభాష్‌చంద్ర బోస్‌లు, భగత్‌సింగ్‌లు, అల్లూరి సీతారామారాజులు మరెందరో పుట్టాలి..అప్పుడే ఈ ‘మేరా మహాన్ భారత్ ’ మరింత ముందుకెళ్ళే అవకాశం ఉంటుంది” అని ఊపిరాడకుండా ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చే నాయకులు, అదే బోస్‌ల్ని, సింగ్‌ల్ని, అల్లూరిల్ని తమ ఇంట్లో మాత్రం పుట్టించొద్దని నిత్యపూజలు చేస్తుంటారు. ‘అవినీతి పెరిగి పోతోంది. నల్లధనం కారు మబ్బుల్లా దేశాకాశాన్ని కప్పేస్తోంది.. విదేశాల్లో అక్రమంగా లక్షల కోట్లు మురిగిపోతున్నాయి.. ఇది నశించాలి.. దీనికి అడ్డుకట్ట వేయాలి.. దేశాన్ని రక్షించాలి..’ అంటూ దివారాత్రాలు ‘అన్నా’లు, వదినలు, ‘బాబా’లు, బావలు, మరదల్లు అందరూ గొంతు చించుకునే వారే కానీ, అదేదో తమ దాకా వస్తే మాత్రం.. ‘అబ్బే..! ఇది అన్యాయం.. మేం అపర సత్య హరిశ్చంద్రులం.. ఏకవాక్కు పరిపాలకులం.. అవినీతి మా ఇంటా వంటా లేదు..’ అంటూ గగ్గోలు పెడుతుంటారు. గాబరా పడుతుంటారు. అందరూ బ్రహ్మణులే.. అయితే కోడి ఎలా మాయం అయిందో ఎవడూ చెప్పడు..!

ఇవన్నీ మనకు తెలుసు.. ఉదయం లేవగానే పేపర్‌లో ఎన్ని నిజాలు, ఎన్ని చెవిలో పువ్వులు, ఎన్ని శ్రీరంగ నీతులు, వాటి వెనక ఉన్న శృంగార గాథలు, టీవీల్లో బఫూన్ల డిబేట్లు



ఉన్నాయో, అవన్నీ వొట్టి ట్రాష్ అనీ, బతకనేర్చిన వారి వ్యాపార పద్ధతులని, సామాన్య జనానికి సంబంధించిన ఒక్క ముక్క కూడా వాటిలో లేదని, ఉండదని మనకు తెలుసు.. కానీ, అన్నీ తెలిసిన మనం ఎంతో సుళువుగా బోల్తాపడడానికి కారణమేమిటో మాత్రం తెలుసుకోలేక పోతున్నాం. ఎందుకంటే మనం చాలా గ్రేట్ గురూ..!

‘దేశ సరిహద్దుల్లో, మండుటెండల్లో, మంచు కొండల్లో నిత్యం శత్రువులతో పోరాడుతూ ప్రాణత్యాగం చేస్తున్న మన వీర సైనికులే మన నిజమైన రక్షకులు. వారికి మా సెల్యూట్..’ అంటూ ఓ నాయకుడు గద్గద స్వరంతో జనం గుండెల్లో శోక సముద్రాల్ని కదిలిస్తాడు. జనం... మనం.. సైనికుల్ని తలుచుకొని బావురుమంటాం. మరి, అంత గొప్ప వృత్తిలోకి, దేశభక్తి లోకి ఏ ఒక్క నాయ కుడి సంతానం కూడా ఎందుకు వెళ్లడం లేదో మనం ఆలోచించం.

విదేశాంగ నీతుల పేరుతో పాత మాటలు చెబుతూ, ఆడ్డం దిడ్డంగా తీసుకున్న నాయకుల నిర్ణయాల వల్ల యుద్ధాలు ఏర్పడి ఎంతమంది, బడుగు బల హీన కుటుంబాల నుండి వచ్చిన సైనికులు వీర మరణం పొందుతున్నారో మనం ఆలోచించం. నాయకులు చెప్పిందే వేదంగా, వారి అండదండలే శ్రీరామరక్షగా భావించి వారికి దాసోహమంటాం.

సేవకులుగా ఉండాల్సిన నాయకులు పాలకులుగా ఎప్పుడు, ఎక్కడ, ఎలా మారారో, మారుతున్నారో మనం గమనించం. నాయకుల కొడుకులు, బిడ్డలు నాయకులుగానే ఎదుగుతారు. తప్పితే, కలెక్టర్‌లుగానో, కమీషనర్‌లుగానో బడా బడా పదవుల్ని పొందుతారు. విదేశాంగ కార్యాలయంలో పెద్ద పదవుల్ని అధిరోహించి, సుష్టిగా కమీషన్‌లు మెక్కి, పర్రెలు బాసిన శవపేటికల్ని, చిలుం పట్టిన తుపాకుల్ని, నాసిరకం ఆయుధాల్ని కొనుగోలు చేస్తారు. వాటితో ఎలాంటి ప్రయోజనం పొందక, మన వీర సైనికులు శత్రువు గుళ్ళకు బలవుతారు. నాయకులు సొల్లు కారుస్తారు. లక్షో, యాభై వేలో పరిహారం మొహాన పడేస్తారు. ఓ సభ పెడతారు. పొగడుతారు.. పేపర్ లో ఫోటోలు వేస్తారు.. ఆ పై నీ దారి నీది.. నా దారి నాది..!!

అయినా మనం నాయకులంటే పడిచస్తాం.. వారి వెంట తోకలూపుతూ నడుస్తాం... ఎందుకంటే మనం చాలా గ్రేట్ గురూ..!

సైనికులెప్పుడూ బడాబడా బాబుల భవనాల్లో, నాయకుల భవంతుల్లో పుట్టరు. పుట్టనీయరు.. ఎందుకంటే నడమంత్రంగా చస్తారు కదా..! నాయకుల కొడుకులు, కూతుళ్ళు చావకూడదు. వాళ్ళు పరిపాలన, పరదోపిడి మాత్రమే చేయాలి. అదికూడా దర్జాగా చేయాలి. సామాన్యులే... కాస్త పొగడ్తలకీ, కొన్ని చిల్లర నాణాలకీ, క్వార్టర్ సీసాలకీ, మాయమాటలకీ పడిపోవాలి. చచ్చిపోవాలి.. వాళ్ళ కుటుంబాలు దరిద్రంలో పుచ్చిపోవాలి.. ఇది మనకు తెలుసు..!

కార్గిల్ వీరులకు ప్రకటించిన కొన్ని పెట్రోల్‌పంపులు, మరికొన్ని చాక్లెట్లు, మిఠాయి డబ్బాలు కూడా ఇంత వరకు ఆ అమరవీరుల తల్లులకు, పిల్లలకు, భార్యలకు అందలేదు. అందవు కూడా.. మరేదో యుద్ధాన్ని ఈ నాయకులు మనపై రుద్దినప్పుడు, అందులో మన బిడ్డలు దేశభక్తి పేరుతో చచ్చినప్పుడు, మళ్ళీ మనం గుండెలు బాదుకొని ఏడ్చినప్పుడు.. అప్పుడు సైనికులు మళ్లీ గుర్తుకొస్తారు నాయకులకీ.. మనకి కూడా...! ఇది కూడా మనకు తెలుసు.. అయినా ఏదో పార్టీకి చెందిన నాయకుడు, ఏదో దురదతో, ఎక్కడ మీటింగ్‌లు పెట్టినా, మనం వెన్నుముకను అమ్ముకొని వేల సంఖ్యలో పోలోమనీ వెళ్తుంటాం. జిందాబాద్‌లు కొడుతుంటాం.. కానీ, ఎదురు నిలిచి ప్రశ్నించం.. 'ఒరే.. నా కొడకా..! అరవై ఏళ్ళ నుంచి ఉపన్యాసాలతో దేశాన్ని స్మశానంలా మారుస్తున్నావే కానీ, ఏదైనా చేసి తగలడరా..!' అని చెప్పలేక పోతున్నాం. ఎందుకంటే మనం చాలా గ్రేట్ గురూ..!!

మొదట్నుంచీ జనం అంటే నాయకులకి పూచిక పుల్లంత విలువ లేకపోయినప్పటికీ, ఇంతకు ముందు జనాల గురించి మాట్లాడే టప్పుడు కాస్త గౌరవాన్ని నటించేవారు. కానీ, ఈ మధ్య నాయకులు జనం పట్ల వారికున్న తేలిక భావాన్ని ఓపెన్‌గా చెప్పి వికటాట్టహాసం చేస్తున్నారు.. ఇదో రకంగా చెప్పాలంటే 'ఏం పీక్కుంటారో పీక్కోండి..' అన్నట్లే ఉంది. టీవీ డిబేట్లలో మేధావులు, నాయకులు జనం గొర్రెలనీ, మద్యానికి, బిరియానికి అమ్ముడు పోయి ఓట్లు వేస్తున్నారనీ బహిరంగంగానే చర్చిస్తున్నారు.

ఎన్నికల్లో ఓడిపోయిన నాయకులు పూనకం వచ్చినట్టుగా ప్రజల్ని, ఓటర్లని ఆడిపోసుకున్నారు. జనం పాపం చేశారనీ, మార్కెట్ వస్తువుల్లా అమ్ముడు పోయారనీ, కన్నీళ్లు చూసి కరిగిపోయారనీ.. ఏదేదో వాగేసి, అంతో ఇంతో సిగ్గూ

## మాయదారి విధానాలు

-నాగెళ్ళ దేవానంద్

ఏవి ఆ సైరన్ కూతలు
ఏవి ఆ ఖాకీ యూనిఫారాలు
ఏవి ఆ సైకిల్ మీద టిఫిన్ డబ్బాలు...

ఏలినోడి కుట్రలు భరించలేక
మిగిలిపోయిన మొండి గోడలు
ఆగిపోయిన యంత్రాలు
మూగవోయిన బట్టల మిల్లులు...

దేశానికి వన్నె తెచ్చిన
ముంబయి అన్నం మిల్లులు
ఆకలి పేగులకు బుక్కెడు బువ్వను అందించిన
ఆ వస్త్ర పరిశ్రమలు...

నోటికాడి ముద్దను లాక్కొన్నట్టు
చెమట వాసన చెల్లదన్నట్టు
కార్మికులను రోడ్ల పాల్జేసి
వెలిసాయి అద్దాల మేడలు...

పెట్టుబడిదారి విధానానికి
కొమ్ముకాసే ప్రభుత్వ విధానాలు
కార్మికుల కొంపలు కూల్చి
బలిసినోని బంగ్లాల ముందు
ఊరకుక్కలై మూలుగుతున్నాయి...

పట్టవా మీకు కార్మికుల కష్టాలు
ఉన్న ఉద్యోగులను పీకేసి
కొత్త ఉద్యోగాలు ఇవ్వకుండా
పెంచారు కొండంత నిరుద్యోగాన్ని...

కార్మికుల కన్నీళ్ళు ఊరికేపోవు
కడలిలో సునామిగా మారి
కదిలిస్తాయి మీ భవనాల పునాదుల్ని
కలిసిపోతారు కాలగర్భంలో...
జాగ్రత్త... తస్మాత్ జాగ్రత్త...!!!

లజ్జాలతో బతుకులు ఈడుస్తున్న జనం గుడ్డల్ని లాగేస్తారు. మనం ఏమీ చేయలేకపోతాం. నాయకుల్లాగే మనం కూడా సిగ్గూ అభిమానం అన్నీ వదిలినట్టే ఉన్నాం.. ఇది కూడా ఓ రకంగా గ్రేటే గురూ..!

నిజానికి మనకు అమ్ముడు పోవడాన్ని అలవాటు చేసింది ఈ నాయకులే కదా..! మన బడుగు, బలహీన, వెతల బతుకుల్ని ఆకలి పేగుల్ని ఆసరాగా తీసుకొని, ఎరగా మద్యాన్ని, అన్నం పొట్లాల్ని మనమీదికి విసిరి, ప్రజాస్వామ్యమంటే ఏమిటో తెలుసుకోకుండా అడ్డ కట్టలు వేసి, వేలిముద్రగాళ్ళలాగా మిగిలించి, వేలుపై ముద్ర వేస్తూ, అరవై ఏండ్లుగా మనల్ని అంగట్లో సరుకుగా మార్చింది ఈ నాయకులే కదా..! అందరూ మనల్ని కొన్నారు. కాంగ్రెసోడు, టీడీపోడు, బీజేపోడు, కమ్యూనిస్టోడు, వాడూ, వీడూ, ఎవడెవడో అందరూ మనల్ని కొన్నారు. కొంటూనే ఉన్నారు. మనం వెర్రిగా అమ్ముడవుతు న్నాం.. మనం చాలా గ్రేట్ గురూ..!!

నాయకుల దృష్టిలో మనం వెర్రి వాళ్ళమే కాదు.. గొర్రెలం కూడా..! ఓ ప్రాంతంలో ఓ ఉద్యమం మొదలవుతుంది. దానికి పోటీ గా మరో ప్రాంతంలో మరో నాయకుడో, నాయకుల బృందమో మరో ఉద్యమానికి తెరతీస్తారు. జనం రోడ్ల మీదికి వస్తారు. విద్యార్థులు తరగతులు ఎగ్గొట్టి ఉద్యమ స్ఫూర్తిలో బజార్న పడతారు. అల్లర్లు, ఆగడాలు కొనసాగుతాయి. ప్రజలు నానా రకాల ఇబ్బందులకు గురవు తారు. బస్సులు ప్రాణాలు పోగొట్టుకుంటాయి. పత్రికలు అమ్మకాలు పెంచుకుంటాయి. టీవీలు రేటింగ్‌ల దుమ్ము దులుపుకుంటాయి.

పోలీసులు చిరాకులవుతారు. పెళ్లాం పెట్టిన బాధల్ని యాదికి తెచ్చుకున్న ఓ పోలీసోడు ధాంమ్మని తుపాకి పేలుస్తాడు. గుంపు లో ఎవడో తన పెళ్ళాం పుస్తె పుటుక్కున తెంపుకుంటాడు. ఆ తర్వాత అక్కడ తల్లుల గర్భసంచులు చిరిగిపోతాయి. చెల్లెండ్ల రాఖీలు తెగి పోతాయి. భార్యల బతుకులు పేలిపోతాయి. శవాల కుప్పలు మిగులుతాయి.




'ఈ ఉద్యమంలో చనిపోయిన వారి పేరును జిల్లాకు పెడతాం. వీళ్ళ కుటుంబ సభ్యులకు అసెంబ్లీ ఎన్నికల్లో సీటిస్తాం. ఆదు కుంటాం..ఆదుకుంటాం.. ఫుట్‌బాల్‌లా తన్నుకుంటాం.. వీళ్ళ పిల్లల్ని చంద్రమండలం పంపిస్తాం. పీనుగుల్ని లెక్కించి పుష్పహారాలు సమర్పిస్తాం. ప్రత్యేకం జిందాబాద్.. సమైక్యం జిందాబాద్.. ప్రత్యేకం ముర్దాబాద్.. సమైక్యం ముర్దాబాద్.. అదీ ఇదీ ముర్దాబాద్.. ఇదీ అదీ జిందాబాద్..' అంటూ నాయకులు, వారి తొత్తులు, టీవీల్లో ముఖాలు వెలిగించుకుంటారు. ఇహ శవాల్ని గుర్తించాలి.. శవాల్లో ఏ ఒక్క శవం కూడా నాయకుల సంబంధీకులకు, బడా బాబుల కుటుంబీకులకు చెంది ఉండదు. పీనుగులన్నీ దళిత, బహుజన, మైనారిటీ, బడుగు, బలహీన కుటుంబాలకు చెందినవయ్యే ఉంటాయి.. ఇట్లెందుకు..? ఉద్యమాల్లో నాయకుల సంతానం, మేధావుల సంతానం, బడా బాబుల సంతానం.. చివరకు వాళ్ళ ఉంపుడుగత్తెల సంతానం కూడా ఎందుకు లేదో మనం ఆలోచించం..

దుఃఖాన్ని ప్రకటించేందుకు వచ్చిన బీజేపీ, కాంగ్రేసు, టీడీపీ, ఆ పార్టీ, ఈ పార్టీ, అన్ని పార్టీలకు చెందిన నాయకుల ముందు మనం బోరుమని గుండెలు బాదుకుంటాం. వాళ్ళేదో ఊడబొడుస్తారనీ కడుపు చించుకుంటాం. వాడు కూడా గ్లిజరిన్ కన్నీళ్లను టీవీ కెమెరాలు తడిసిపోయేలా కారుస్తాడు. తర్వాత కారులో వెళ్లిపోతాడు. మనం ఆ శవాల్ని తీసుకొని స్మశానానికి బయల్దేరతాం. తిరిగి వచ్చే ప్పుడు.. 'ఉద్యమం జిందాబాద్' అని ఎవడో అరుస్తాడు.. పోటీగా ఎక్కడో మరెవడో కూస్తాడు. మనలో ఒకడు అటువైపు, మరొకటు ఇటు వైపు చీలిపోయి 'జిందాబాద్.. ముర్దాబాద్'లు కొడుతుంటాం.. నాయకులు నవ్వుకుంటారు. స్మశానంలో కాలుతున్న బడుగు పీనుగు కార్చిన రెండు కన్నీటి బొట్లు చితి మంటల్లో ఆవిరవుతాయి. అవి మనకు కనిపించవు.. ఎందుకంటే మనం గ్రేట్ గురూ..!!

ఈ దేశంలో ఏ ఉద్యమమైన బడుగుల పీనుగుల్ని పునాదులుగా మార్చుకొని ఎదిగినవే..! చిత్రం ఏంటంటే, చివరికి అన్నల ఉద్య మంలో కూడా బడుగులే బలి పశువులుగా మారుతున్నారు. ఇక్కడ కూడా నాయకత్వ నిరంకుశమే..! అప్పుడప్పుడు అక్కడక్కడా బడా కుటుంబాలకు చెందిన వారు కూడా తుపాకీ గుళ్ళకి బలవుతున్నప్పటికీ వారి సంఖ్య చాలా తక్కువ. అంటే అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతూ అన్యాయంగా చచ్చేవాళ్ళు కూడా... బడుగు జనమే.. మనమే..!! శవాలకు రంగులు అద్దడం అపచారమే కావొచ్చు కానీ వాస్తవ పరిస్థితుల్ని ఎత్తిచూపాలంటే ఈ అపచారాలు చేయక తప్పడం లేదు మరి..!!

నాయకుల ప్రయోగాలకు మనం ముడి పదార్థంగా మారుతున్నాం. కాళ్ళ వద్ద పడి ఉండాల్సిన ప్రజాప్రతినిధిని నెత్తిమీద ఎత్తు కొని మోస్తున్నాం. వాడు మన బలహీనతల్ని పూర్తిగా పసిగట్టాడు. ఎక్కడ దెబ్బ కొట్టాలో అక్కడ కొడుతున్నాడు. అధికారమే పరమావధిగా వాడు ముందుకు సాగుతూ, మనల్ని అంధకార బంధురంలోకి నెట్టేస్తున్నాడు. అసలు విషయాలు మనదాకా రాకుండా మనల్ని మభ్య పెడుతున్నాడు. అనవసరపు వివాదాల్లోకి మనల్ని లాగి వాడి పబ్బం గడుపుకుంటున్నాడు. అధికార లబ్దికో, అధికార స్థిరత్వానికో, ఉనికిని నిలుపుకోవడానికో వాడు మనల్ని ముక్కలు ముక్కలుగా చేసి వాడుతాగే మందులో మనల్ని జుర్రుకుంటున్నాడు. ఇదంతా మనకు తెలుసు కానీ మనం నోరు మెదపకుండా మన నోట్లో, మెదట్లో చిత్రవిచిత్ర విషయాల్ని కుక్కుతున్నాడు. ఎందుకంటే మనం చాలా గ్రేట్ గురూ..!!

'అపరిపక్వ ప్రజాస్వామ్యానికంటే నియంతృత్వమే మేలన్నా'డెవరో..! ప్రజాస్వామ్య ముసుగులో నేటి నాయకులు అదుపులేని నిరంకుశాన్ని అమలు పరుస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఒక ఫార్స్‌గా మార్చి కుటుంబ పాలనకు దారులు వేస్తు న్నారు. ఈ దేశంలో ఓటరు ఓటరుగానే పుట్టి, ఓటరుగానే పెరిగి, ఓటరుగానే బతికి, ఓటరుగానే చచ్చి, ఓటత్వాన్ని తన వార సులకు మిగిల్చి వెళుతున్నాడు. నాయకుడి ఇంట్లో నాయకుడే పుడుతున్నాడు. అధికారాన్ని వారసత్వంగా ఆకాంక్షిస్తు న్నాడు. దోపిడీపై సర్వహక్కుల్ని పేటెంట్ చేసుకుంటున్నాడు. అరు దశాబ్దాల తర్వాత కూడా ప్రజాస్వామ్యం పట్ల ప్రజలకు పూర్తి అవగాహన కలగలేదంటే అది ప్రజల తప్పెలా అవుతుంది..? నిస్సందేహంగా అది నాయకుల తప్పే..! ఆ తప్పు వాళ్ళు కావాలని చేస్తున్నదే..!

వీళ్లంతా మనల్ని ఈ రకంగా వెర్రిబాగోల్లుగా మార్చి వేటాడుతుంటే.. మనం చేతులు కట్టుకొని ఎన్నాళ్ళు, ఎన్నేళ్ళు ఊర్కుంటాం.. ఊర్కోలేం..! పిడికిలి బిగించాలి.. కళ్ళు చింత నిప్పుల్లా మండించాలి..! మనం అమ్ముడు పోయే రకం కాదనీ, వాళ్ళ తలపై ఉన్న అధికారమనే జేజెమ్మనీ తొడగొట్టి నేలపైకి రప్పించాలి..! మనం అంటే జనం... జనం అంటే ఒక్కో నిప్పు కణం... అని నిరూపించాలి.

అప్పుడే మనం చాలా గ్రేట్ గురూ..!!

❀❀❀

# వ్రతం – ఐరావతం

– నడిమెట్ల యెల్లప్ప

నిన్నటిని మరిచి
రేపటికి పునాది వేస్తూ
నేటిలో ...
పురుడోసుకుంటున్న
నాకు
కావాలి నువ్వే
బలమైన ఉనికికి
శ్రీకారం చుట్టాలి
నీతోనే...
ఈ మహత్తర పనికి
రథసారథివి నువ్వే...
ఈ కథ గమ్యం చేరేవరకు
దీన్ని రమ్యంగా మలిచేందుకు
నన్ను మనిషిగా మార్చేందుకు
కావాలి నువ్వే...
నా కడవరకు
మన కథ చివరి వరకు
అది కడలికైనా
కలలో తీరని కోరికైనా
నువ్వే...
నేను ప్రతి దినం చేస్తున్న
ఏకైక 'వ్రతం'
నా 'ఐరావతం'...!!

❀❀❀





ఓం శ్రీ సాయినాథాయ నమః
AIRCONDITIONED
SAI CLASSES
PROFESSIONAL TEACHERS
OFFICE : B.D.D. Chawl No. 108/1 & 109/2, Worli, Mumbai - 400 018.
Mob. : 9821232010 / 8080809069 / 9222505286
తెలుగు బాంధవులందరికి దీపావళి శుభాకాంక్షలు
శ్రీ యెముల్ జయప్రకాశ్
గారికి
జన్మదిన
శుభాకాంక్షలు
14th
November


సమస్త తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక
దీపావళి శుభాకాంక్షలు
Happy Diwali
కస్తూరి హరిప్రసాద్
ప్రధాన కార్యదర్శి
పద్మశాలి సమాజ సుధరక మండలి
కార్యవర్గ సభ్యులు
ది బొంబాయి ఆంధ్రమహాసభ & జింఖాన
మంతెన రమేష్
ట్రస్టి
పద్మశాలి సమాజ సుధరక మండలి
మాజి - ధర్మకర్తల మండలి - కార్యదర్శి
ది బొంబాయి ఆంధ్రమహాసభ & జింఖాన

# బాధ్యత మనదే..!

- బడుగు విశ్వనాథ్

ఇటీవలే మన మహాసభలో లాటరీ ద్వారా నూతన వ్యక్తులకు సభ్యత్వం కల్పించాం. చాలా సంతోషం. మహాసభలో సభ్యత్వం కోసం ఎంతో ఆసక్తి చూపుతున్నారంటే అది మహాసభ పట్ల పెరుగుతున్న ఆదరణ కావొచ్చు లేక మహాసభలో జరుగుతున్న కార్యక్రమాల పట్ల ఆకర్షణ కావొచ్చు.

ఏదిఏమైన ఒకప్పుడు అందని ద్రాక్షపండులాంటి మహాసభ సభ్యత్వం అందుబాటులోకి రావడం, సభ్యులుగా చేరేందుకు ఒకరకమైన పోటీ వాతావరణం ఏర్పడడం మన సంస్థ పట్ల ప్రజల్లో పెరుగుతున్న అంచనాల్ని, ఆకాంక్షల్ని ప్రతిబింబిస్తోంది.

దాదాపు తొంబై సంవత్సరాల చరిత్ర ఉన్న ఆంధ్ర మహాసభ కీర్తి కిరీటంలో ఎన్నో మణిహారాలున్నాయి. ఎంతో గొప్ప చరిత్ర ఉంది. ఒకప్పుడు మహాసభలో ఉన్నత ఉద్యోగులు, భాషాపండితులు, మేధావులు, సమాజంలో పరపతి గలిగిన వారు మాత్రమే సభ్యులుగా ఉండేవారు. మారుతున్న కాలంతో పాటు మహాసభలో కూడా మార్పులు, చేర్పులు చోటుచేసుకున్నాయి. ప్రస్తుతం మహాసభ పై మమకారం, తెలుగు భాషపై అనురాగం ఉన్న వ్యక్తులంతా సభ్యులుగాచేరేం దుకు తాపత్రయపడుతున్నారు. ఇది స్వాగతించాల్సిన అంశం.

అయితే, మనం ఇక్కడ కొన్ని అంశాలను ప్రస్తావించుకోవాలి. ఎందుకు మహాసభలో సభ్యత్వం కోసం ఇంతగా పోటీ పడుతున్నారు..? ఇక్కడ జరిగే కార్యక్రమాల కోసమా..? ఇక్కడ ఉన్న పుస్తక భాండారం కోసమా..? ఇక్కడ నిర్వహించే క్రీడా పోటీల్లో పాల్గొనడం కోసమా..? ఇక్కడ జరిగే ఆధ్యాత్మిక వేడుకల కోసమా..? కార్యక్రమాల్లో పాల్గొనడానికి, గ్రంథాలయానికి రావడానికి, ఆటల్ని అస్వాదించడానికి, పూజలు చేసుకోవడానికి సభ్యత్వమే అక్కరలేదు. సభ్యులుకాని వారు కూడా వీటిలో పాల్గొనవచ్చు.

మరి ఇంతకు పూర్వం సభ్యులైన వారెంత మంది ఆంధ్రమహాసభకు రెగ్యులర్‌గా వస్తున్నారు..? కనీసం కార్యక్రమాల్లో పాల్గొనేందుకైనా వస్తున్నారా..? సంవత్సరానికొక్కసారైనా ఆంధ్రమహాసభ నేలతల్లిని ఆత్మీయంగా పలకరిస్తున్నారా..? మహిళలు, పురుషులు కలిసి దాదాపు మూడు వేల మంది సభ్యులు ఆంధ్రమహాసభలో ఉండి ఉండొచ్చు. కానీ సంవత్సరానికొక్కసారి జరిగే ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వేయి మంది కూడా రావడం లేదు.

గత పది సంవత్సరాల నుండి గనక చూసినట్లయితే కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన వారు కూడ కార్యక్రమాల్లో ఎక్కువగా కనిపించడం లేదు. ఏదో ఒకసారి వ్యక్తిగత కారణాల వల్ల రాలేకపోయారనుకోవచ్చు. కానీ ఎన్నికైన తర్వాత నెలవారి కార్యవర్గ సమావేశాలకు కూడా సరిగ్గా రాని ప్రతినిధుల్ని ఏమనాలి..?

తెలుగు భాషా, సాహితీ, సంస్కృతుల్ని కాపాడే తల్లిలాంటిది మన మహాసభ. ఆ తల్లి నీడలోకి రావాలని. ఆ తల్లి ఒడిలో చేరాలనీ అనుకోవడంలో తప్పులేదు. కానీ ఆ తల్లి సేవలో తరించాలి కూడా..! కేవలం సభ్యత్వం తీసుకున్నంత మాత్రానా, కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనంత మాత్రాన ఒరిగేదేం లేదు. తమ వంతు కర్తవ్యాన్ని, తమవంతు బాధ్యతల్ని చిత్తశుద్ధితో నిర్వహించినప్పుడే మనం మన కన్నతల్లి లాంటి మహాసభ రుణం తీర్చుకోగలం.

సభ్యత్వం లభించిన తర్వాత, ఎన్నికల్లో పోటీ చేస్తున్న తరుణంలో చూపించే ఉత్సాహం, ఉత్తేజం మహాసభలో జరిగే కార్యక్రమాల పట్ల కూడా చూపించాలి. సభ్యులు అప్పుడప్పుడు వచ్చి కార్యవర్గానికి తగిన సూచనలు ఇవ్వాలి. మహాసభ సంక్షేమం కోసం నిరంతరం పాటుపడాలి. మహాసభ గౌరవ ప్రతిష్టలను కాపాడే బాధ్యత కేవలం కార్యవర్గానికి చెందినది మాత్రమే కాదు. ఇది అందరి సమిష్టి బాధ్యత, కర్తవ్యం కూడా..!

నూతన సభ్యులందరికీ స్వాగతం పలుకుతూ, వారికీ, పాత సభ్యులకు కూడా ఒక సవినయ విన్నపం ఏమనగా, ప్రతి సభ్యుడు వీలైన ప్రతిసారి మహాసభ కార్యక్రమాల్లో పాల్గొనాలి. కార్యక్రమాలను విజయవంతం చేయాలి. మంచి కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రతిపాదించాలి. అప్పుడే మహారాష్ట్రలో తెలుగువారి స్వాభిమానానికి ప్రతీక అయిన ఆంధ్రమహాసభ గౌరవాభిమానాల్ని కాపాడిన వారం అవుతాం. సభ్యత్వం అయినా, పదవులు అయినా అలంకారం కాదు. ఒక బాధ్యత. ఒక జవాబుదారీ..

ఈ విషయాన్ని గ్రహించాలనీ, మనమంతా కలిసి మహాసభ డెవలప్‌మెంట్‌తో పాటు అన్ని రకాల కార్యక్రమాలకు సహకరించాలనీ కోరుతూ, అన్యధాభావించవద్దని మరొక్కసారి సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

# సిప్రాలి

– శ్రీశ్రీ

ప్రజా జీవితపు దారుల
పయనించేవారలు
రకరకాల విమర్శలకు
తలయొగ్గక తీరదు...

వ్యక్తుల ప్రైవేట్ బ్రతుకు
వారి వారి సొంతం
పబ్లిక్‌లో నిలబడితే
ఏమైనా అంటాం...

ఉన్నమాట అంటేనే
ఉలికి పడాలా?
యథార్థాన్ని వాదించే
బంధువునే విడాలా..?

పిల్లికి గంటను కట్టే
ఆఖువు తానెవడు?
కళ్ళకు గంతలు కట్టే
జీడికి రాజెవడు?

పాతపడ్డ పద్ధతులకు
కొత్తపేరు పెట్టడం
ఆటవిక యుగాల వైపు
అందర్నీ నెట్టడం...

ప్రపంచాన్ని చూడలేని
కవిత నిజం చూపదు
ఇసకలోన తల దూర్చిన
ఉష్ట్ర పక్షి బాపతు...

అరె యార్ ఇధరావ్ దేఖో
ఆంధ్రుల దినపత్రిక
పెట్టుబడికి కట్టుకథకి
పుట్టిన విషపుత్రిక...

❀❀❀

## సభ్యులకు మనవి

- మీ చిరునామాగానీ, ఫోన్ నంబర్‌గానీ మారితే వెంటనే మాకు రాసి పంపండి.
- దర్పణంలో ప్రచురణార్థం కవితలు, జోక్స్, వింతలు విశేషాలు, చిన్న చిన్న కథలు, వ్యాసాలు రాసి పంపండి. ప్రచురణకు అర్హమైన వాటిని అవసరం వస్తే చిన్నచిన్న మార్పులు చేసి ప్రచురిస్తాం.
- సభ్యులు ఏదైనా సామాజిక, సాంస్కృతిక, సాహితీ, క్రీడా, విద్యా లాంటి రంగాల్లో ఏదైన అవార్డులు, రివార్డులు పొందినట్లయతే మాకు తెలపండి. వీలైతే అందుకు సంబంధించిన ఫోటో కూడా పంపండి. ప్రచురిస్తాం.
- రచనలు తమ స్వంతమనీ హామీ పత్రం జతచేయండి.
- ప్రచురణ విషయంలో సంపాదక వర్గానిదే తుది నిర్ణయం. వాదోపవాదాలకు తావులేదు.
- పెళ్ళి రోజులు, పుట్టిన రోజుల గురించి ముందుగా తెలపండి..ఉచితంగా ప్రచురిస్తాం.
- సభ్యులకు చెందిన సంతాప వార్తలు కూడా ప్రచురిస్తాం.

***ఈ దర్పణం ఆంధ్రమహాసభ సభ్యుల మనోదర్పణానికి దర్పణం కావాలన్నదే మా ఆశయం.***



మహాసభ ముఖపత్రిక దర్పణంను ప్రతినెలా మీకు రెగ్యు లర్‌గా అందించేందుకు మేం కట్టుబడి ఉన్నాం. సమచా రంతో పాటు విలువైన సాహిత్యాన్ని అందించే విధంగా దాన్ని తీర్చిదిద్దుతున్నాం. అయితే ఇది చాలా ఖరీదైన వ్యవహారం గనక, మీరు, మీ పరిచయ స్తులు దర్పణం కోసం ప్రకటనలు ఇవ్వాలనీ మనవి చేస్తున్నాం.

దీంతో మీకు తగిన గుర్తింపు లభించడమే కాకుండా, మహాసభకు మీ వంతు సేవలందించిన వారవుతారు. అంతేగా క, ప్రకటనల్ని ఇప్పించిన వారికి దర్పణంలో రాతపూర్వకంగా కృతజ్ఞతలు కూడా తెలుపుతామని మనవి చేస్తున్నాం.



A.V. NAGESWARA RAO
PRO - Shriram Chits (M) Ltd.
anr28@rediffmail.com
Mob.: 9029434560 / 9833434572
మీ విశ్వసనీయమైన ఆర్థిక
నేస్తం-నేటికీ, ఏనాటికీ!
శ్రీరామ్ చిట్స్
Shriram Chits
Empowering People Through Prosperity
• Chit Funds
• Deposits
• Life Insurance
• General Insurance
• Personal Loans
• S.M.E. Loans
• Loans Against property
• Gold Loan
• Loan For Gold Purchase
Shriram Chits (Maharashtra) Ltd.,
Advt.



# బారసాల (కథ)

– వెంపరాల వెంకటలక్ష్మీ శ్రీనివాసమూర్తి

**ఊరిలో అడుగుపెట్టి సుమారు ఐదు సంవత్సరాల పైనే అయింది. ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో ఉండటంతో తాతగారు ఎన్నిసార్లు రమ్మని పిలిచినా రాలేకపోయానిక్కడికి. ఎలాగయినా మా అబ్బాయి బారసాల ఈ ఇంట్లోనే జరగాలని పట్టుబట్టడంతో రావడం తప్పని సరి అయింది.**

నాన్నగారు, అమ్మ, నా భార్య అందరూ నాలుగు రోజులు ముందుగానే వచ్చారు. నేను కొంచం ఆఫీసు పని ఒత్తిడి వల్ల ఈ రోజే రావడం జరిగింది. వ్యక్తిగతంగా నాకు ఈ ఊరన్నా, ఈ పరిసరాలన్నా ఎంతో ఇష్టం. చిన్నప్పుడు సెలవులకి వచ్చి ఇక్కడ గడిపిన సందర్భాల్లోని తీపి గుర్తులు అనేకం.

బుల్లబ్బాయి గారి మామిడితోటలో మామిడికాయలు తెంపటం, నూకరాజు గాడు తాటి చెట్టెక్కి మాకు తాటికాయలివ్వడం, అవి మేము తినడం, పంచాయితీ చెరువులో ఈతకొట్టడం, చెరుకు గానుగల దగ్గర వేడివేడి బెల్లం తినడం... ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఎన్నెన్నో... గుర్తులు, అనుభూతులు, ఈ యాంత్రిక జీవితంలో మళ్ళీ తిరిగిరాని మధురానుభూతులు.

మా ఊళ్ళో ముఖ్యంగా నాలుగు సెంటర్లు. బస్ దిగి ఊళ్ళో అడుగుపెట్టగానే ఒక్కసారిగా ఆశ్చర్యమేసింది. జగన్నాథపురం ఇలా మారిపోయిందేమిట్రా అనుకున్నాను. బస్ కరెక్టుగా గాంధీ సెంటర్ దగ్గర ఆగింది. అక్కడున్న గాంధీగారి విగ్రహాన్ని చూశాను. ఇక్కడ ఏదో నిన్నో, మొన్నో గాంధీ



జయంతి వేడుకలు జరగలేదు కదా అనుకున్నాను. విగ్రహానికి నిండైన పూలమాలలతో అలంకరించబడి ఉంది. ఊరిలోకి ఎవరైనా ప్రముఖ వ్యక్తి వస్తున్నాడేమో, అందుకే అలా అలంకరించారేమో అని సరిపెట్టుకున్నాను. తాతగారింటికెళ్ళే లోగానే నాలుగు వీధులు చూసి నలుగురిని పలకరిద్దామను కున్నాను.

బస్ దిగగానే నా కోసం వచ్చిన రంగడితో నా లగేజీ ఇంటికి పంపించి, అక్కడికి వచ్చిన మా బావమరిదితో కలిసి ఊరు చూడడానికి బయలుదేరాను. నిన్నలా, మొన్నలా లేవు పల్లెటూళ్ళు. ఎంత మార్పు. అన్ని ఊళ్ళూ ఇలాగే ఉన్నాయా...? లేక ఈ ఊరొక్కటే ఇలా మారిపోయిందా అనిపించింది.

వీధులన్నీ నడవడానికి ఎంతో సౌలభ్యంగా కాంక్రీట్‌తో వేసి ఉన్నాయి. ఊరంతా కొత్త పెళ్ళికూతురిలా ముస్తాబై మెరిసిపోతోంది. గాంధీ సెంటర్ నుంచి ముందుకు తిరిగి మొదటి సందులోకి అడుగుపెట్టాను. చిన్నప్పుడు నేను చదువుకున్న స్కూలు. ఆశ్చర్యం...! అదిప్పుడు స్కూల్ కాదు. హైస్కూల్...!! చుట్టూ విశాలమైన ప్రాంగణం. కాంపౌండ్. గోడ వెంబడి పూలమొక్కలు.

అలా నడుచుకుంటూ ముందుకు వెళ్ళాను.

పంచాయితీ ఆఫీస్ సెంటర్. ఒకప్పుడు నేను ఆ ఆఫీసు గోడ మీద కూర్చుని స్నేహితులతో పిచ్చాపాటి కాలక్షేపం చేసిన చోటు. ఎంత మార్పు. ఆఫీస్ చుట్టూ చక్కని ప్రహారీ గోడ. లోపల అందంగా పెంచబడిన మొక్కలతో కూడిన ఉద్యానవనం. బయట కూర్చోడానికి అమర్చబడిన సిమెంట్ బెంచీలు. ఇది మా ఊరేనా..! అని అనిపించింది.

# వీరుడికి వందనం

సాహితీ దర్పణం

పాల బుగ్గల పసిడి మొగ్గ — మండల గుర్నాద్
నింగికెగిసిన నిప్పు రవ్వ
లక్ష్యసాధన గుండెలోన
మరుమిట్లు గొలిపే తారాజువ్వ
భరతమాత గుండెపైన
జెండా నాటిన దుండగులను
వందిమాగధ ముష్కరులను
సంధికాలపు సైంధవులను
గుండె అదరగా హడలుగొట్టి
మాతృభూమిని చెరను బట్టిన
తెల్ల కుక్కల పీకబట్టి
దుమ్మురేపే గుర్రమెక్కి
తెల్లనక్కల కోర్టు కుక్కల గుండెమీద
బాంబులేసిన వీరబిడ్డ
తెల్ల కుక్కల నల్ల కోర్టులు
కక్ష చేసిన శిక్షముందు
తొణకక, బెణకక భీతిరిల్లక
చాతి విరిచి తొడలు చరిచి
భీతి చెందని నడక నడిచి
తాడు ఉరిని ముద్దుపెట్టిన
భరతమాత ముద్దు బిడ్డ
షహీద్ భగత్‌సింగ్‌కు లాల్‌సలాం..!!

❀❀❀

మళ్ళీ అలా కొంత దూరం నడుచుకుంటూ ముందుకెళితే అదే సీతమ్మ రేవిడి. నా చిన్నప్పుడు అక్కడ బోరు వుండేది. అక్కడ గ్రామస్తులందరూ నీళ్ళు పట్టుకొని ఇళ్ళకు మోసుకెళుతూ వుండేవారు. ఇప్పుడా ప్రదేశంలో పెద్ద నీళ్ళ ట్యాంక్, దానికి కుళాయిలు అమర్చబడి ఉన్నాయి. జనం అందరూ హాయిగా నీళ్ళు పట్టుకుంటున్నారు. అయిదేళ్ళలో ఎంత మార్పు అనుకున్నాను.

నాలుగో కూడలి దగ్గర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని చూశాను. ఈసారి నేను పెద్దగా ఆశ్చర్యపోలేదు. ఎందుకంటే నాకిప్పుడు పూర్తిగా అర్థమైంది. ఊరంతా బాగా అభివృద్ధి చెందిందని గ్రహించాను.

అలా వెళుతున్న త్రోవలో నా చిన్ననాటి స్నేహితుడు త్రినాథ్ కనబడి 'వెంకట్రాయుడూ.. ఎప్పుడొచ్చారు..? ఎలా వున్నారు..?' అంటూ ప్రశ్నల వర్షం కురిపించాడు.

వాడికి నేను వచ్చిన విషయం చెప్పి పనిలో పనిగా 'ఏంట్రా..! ఊరంతా బాగా మారిపోయింది. అన్ని రోడ్లు చక్కగా సిమెంట్ రోడ్లయిపోయాయి. రోడ్డు మీద కూడా ఎక్కడా గుంటలు లేవు. పదిహేను ఏళ్లుగా జరగని అభివృద్ధి అయిదు సంవత్సరాలలో ఎలా చేశారు...?' అని అడిగాను.

'వెంకట్రాయుడూ..! మీ తాతగారు శ్రీపతి నాయుడు గారు ప్రెసిడెంట్‌గా ఉన్న పదిహేను ఏళ్ళలో ఒక్క మంచి పనీ జరగలేదు. కానీ రఘురామయ్యగారు ప్రెసిడెంట్ అయ్యాక ఊరు దశ మారిపోయింది. ప్రజలందరూ కూడా ఏదో ఒక పని చేసుకొని హాయిగా బతుకుతున్నారు ఉపాధి లోటు లేకుండా బతుకుతున్నారు. మీ తాతగారు వచ్చిన గ్రాంట్‌ను వచ్చినట్టు స్వాహా చేసేవారని జనం అనుకుంటున్నారు. ఊరు గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. కానీ, రఘురామయ్యగారు ప్రభుత్వం నుంచి వచ్చిన గ్రాంటుతో పాటు, ఆయన సొంత ఆస్తి ని కూడా ఖర్చుపెట్టి ఊరుని ఈ స్థాయికి తీసుకువచ్చారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం అంటే ఏంటో చూపించా రు. నిజంగా ఆయన దేవుడు. మహానుభావుడు ..' అన్నాడు.

ఒక్కసారిగా లాగిపెట్టి చెంప చెళ్ళుమనిపించి నట్టనిపించింది. తాతగారు పదిహేను సంవత్సరాలుగా అక్కడ సర్పంచ్‌గా పని చేశారనీ, మంచి పేరని విన్నాను. కానీ, నిజం తెలుసుకునే సరికి దిమ్మదిరిగి, మౌనంగా ఇంటికి వెళ్ళిపోయాను.

బారసాల కార్యక్రమానికి రంగం అంతా సిద్ధమయింది. కార్యక్రమం జరుగుతోంది. కార్యక్రమం ఇక్కడ జరుగుతుండడంతో అంతా కుర్రవాడికి ముత్తాత శ్రీపతి గారి పేరే పెడతారనీ అనుకోసాగారు. చివరికి నామకరణ మహోత్సవంలో 'రఘురామయ్య' అని నేను పేరు పెట్టడంతో ఒక్కసారిగా అక్కడి వాతావరణం వేడెక్కింది.

వెంటనే తాతగారు లేచి, 'నా పేరు పెట్టలేదని నాకు బాధలేదు. కానీ ఇదేం చోద్యంరా..? మన ప్రతిపక్షం వాడి పేరు మన ఇంటి వారసుడికెలా పెడతా్రా..?' అంటూ విరుచుకుపడ్డారు.

అప్పుడు నేను నోరు విప్పాను.

'తాతగారు..! పేరనేది పది మందికి మంచి చేసేడివాడిది, నలుగురి హితం కోరేవాడిది పెట్టాలి. కానీ, పదిమందిచే విమర్శించబడుతూ, నలుగురి హితం కోరని వాడిది కాదని నా అభిప్రాయం. ఊర్లో ఎక్కడ చూసినా రఘురామయ్య

గారిని దేవుడని అందరూ పొగుడుతున్నారు. గ్రామానికి ఆయన చేసిన మంచిని కొనియాడుతున్నారు. మీరు పదిహేను ఏళ్ళలో చేయని అభివృద్ధిని ఆయన ఐదు సంవత్సరాలలో చేసి చూపించారు. రేప్పొద్దున నా వారసుడు (కొడుకు) కూడా పదిమందిచే ప్రశంసించబడాలా..? లేక విమర్శించబడాలా...? ఇప్పుడు చెప్పండి. మంచికి మించిన అర్హత వేరే వుంటుందా...?'

ఆ మాటలు విన్న శ్రీపతి రాయుడు కళ్ళు చెమర్చుకుపోయాయి. నోటమాట రాక స్థాణువై పోయాడు.

❁❁❁

## మనసు వేదన

- విజయదుర్గ

నీ నీడనై
నీ వెంట ఉంటున్న నేను
నీ ప్రేమనై.. శ్రుతినై .. నీ జతనై
నీ అనురాగానికి అకృతినై
ముందు నడిచే
నీ అడుగుల్లో అడుగునై..
నీకై తపిస్తూ
నీ దానిగా మురుస్తూ..
కొండంత నీడలో
నేను తరిస్తూ...
నీకై తపిస్తూ
నీపై నా తరగని ఆశలతో
మనసు నిండుగా
మమతలు పెంచుకొని
ఈ భూమ్మీద నువ్వున్నంత కాలం
నీ నీడనై ఉండాలనీ ...
మనమున్నంత వరకు
మన ప్రేమ జగమంతా నిండాలనీ
నా ఆరాధన..
నా మనోవేదన...!!



❁❁❁

## సిరియా..!

- అక్కినపెల్లి దుర్గేశ్

దారులెన్నో ఉన్నా
గమ్యం తెలియని బాటసారులు
నేడు సిరియా ప్రజలు...
చావో బతుకో
ఏదీ తెలియని ప్రయాణం
సముద్రం మీద నడకలు
సగం మందే దరికి..
ఐనా ఎవరో ఆదుకుంటారనే ఆశ...!
ప్రపంచ దేశాధినేతలకు
ఓ పార్లమెంటు ఉంది
అదే ఐక్యరాజ్య సమితి
కండ్లుండి చూడలేనిది
దానిని ఆడించేది
కాగితం పులి అంకుల్ సామ్ కదా..!
సహచర దేశాలు
ముల్ల కంచెలు నాటాయి
మానవత్వాలు మంటకలిసినందుకు
ఓ సాక్ష్యం...
సముద్రంలో
మరణ మృదంగం
వినపడలేదా
మతాలపేరుతో
జాతుల పేరుతో/
సరిహద్దుల పేరుతో
అగ్రదేశాల
ఆధిపత్య పోరులో
ఇంకా ఎన్నాళ్ళు బలవుదాం...

❁❁❁



**జరగబోయే కార్యక్రమాలు**

## మ్యాజిక్ షో

**తేది: 16.11.2015 సోమవారం,**
**సా॥ 6.30 గంటలకు.**





పిల్లలకు మ్యాజిక్ అంటే ఇష్టంగా వుంటుంది. పెద్దలకు హాస్యం అంటే ఇష్టంగా వుంటుంది. మరి మ్యాజిక్, హాస్యం రెండూ కలగలిపి కార్యక్రమం నిర్వహిస్తే ఎలా ఉంటుంది..? ఇంకెలా వుంటుంది..? పిల్లలకు, పెద్దలకు, మహిళలకు అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుంది. అందుకే ఆంధ్రమహాసభలో 16 నవంబర్ నాడు హాస్యం తో కూడిన మ్యాజిక్ షో నిర్వహిస్తున్నాం.

బాలసాహిత్యంలో కేంద్రసాహిత్య అవార్డు గ్రహీత, 'మ్యాజిక్ చాప్లిన్' బిరుదాంకితులు, విజయవాడలో జన్మించి హైదరాబాద్‌లో స్థిరపడి జాతీయ, అంతర్జాతీయ ప్రఖ్యాతి పొందిన చొక్కాపు వెంకటరమణ ద్వారా అటు పిల్లలను, ఇటు పెద్దలను అలరించే కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నాం.

చొక్కాపు వెంటకరమణ బాలసాహిత్యంలో కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత కావున కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులతో ముఖాముఖిగా మాటా మంతీ కూడా నిర్వహించి. మ్యాజిక్‌కు, పోయెట్రీ (తెలుగు / ఇంగ్లీష్) కి చెందిన మెళకువలు కూడా నేర్పిస్తారు.
ఈ కార్యక్రమం అన్ని వయసుల వారికోసం ఉంటుంది గనక మీరంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలనీ, కార్యక్రమం తర్వాత ఆంధ్రమహాసభ తరపున అందించే అల్పాహారాన్ని స్వీకరించాలని కోరుతున్నాం.

అంతేకాదండోయ్..! ఈ కార్యక్రమానికి వార్త దినపత్రికలో 'మొగ్గ' శీర్షిక నిర్వహిస్తూ, మరో వైపు 'మొలక' అనే పత్రికకు సంపాదకత్వం వహిస్తూ తెలుగు పాఠకుల్ని అలరిస్తున్న వేదాంత సూరి కూడా వస్తున్నారు.

ఇంకేం..! మనమంతా ఈ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొనాలి కదా..! మీకు స్వాగతం పలుకుతున్నాం...!!

**జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని తేది:16.11.2015 నాడు ఆంధ్రమహాసభ ప్రాంగణంలో వయోపరిమితి లేకుండా చిత్రలేఖన పోటీలు (డ్రాయింగ్ కాంపిటీషన్) నిర్వహిస్తున్నాం. ఇందులో తెలుగువారు మాత్రమే పాల్గొనేందుకు అర్హులు.**
**డ్రాయింగ్ పోటీలకు కావాల్సిన డ్రాయింగ్ పేపర్ ఆంధ్రమహాసభ అందిస్తుంది.**
**కలర్స్, ప్యాడ్స్ తదితర మెటీరియల్స్ సొంతంగా తెచ్చుకోవాల్సి ఉంటుంది.**

- **చిత్రలేఖనానికి అంశం పై ఎలాంటి కండిషన్స్ ఉండవు.**
- **ఏ అంశం పైనైనా చిత్రలేఖనం చేయవచ్చు.**
- **పోటీలో పాల్గొన్నవారందరికీ బహుమతులు ఉంటాయి.**
- **విజేతలకు ప్రత్యేక బహుమతులు అందచేయబడతాయి.**



**సమయం పగలు 4.00 గంట నుండి ...**
**వివరాలకు ఆంధ్రమహాసభ కార్యాలయాన్ని సంప్రదించండి.**


**త్వరలోనే....**

ఆంధ్రమహాసభ, సాహిత్య విభాగం తరపున కేంద్ర సాహిత్య అకాడెమీ గ్రహీత, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయపు పూర్వ ఉపకులపతి **ఆచార్య డా॥ ఎన్.గోపి** గారికి ఆంధ్రమహాసభ తరపున **'జీవసాఫల్య పురస్కార ప్రధానోత్సవ'** కార్యక్రమం.

జరగబోయే కార్యక్రమాలు

## కార్తీక దీపోత్సవం

తేది: 30.11.2015 సోమవారం
సా॥ 6.30 గంటలకు.



నవంబర్ 30, సోమవారం నాడు మహిళాశాఖ అధ్వర్యంలో మంగళకరమైన 'కార్తీక దీపోత్సవ' కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా దీపాలంకరణ గావించి వెలుగుల ఆకాశాన్ని ఆవిష్కరిస్తారు.

మన జీవితాలు కూడా మంగళకర దీపాల వెలుగుల్లాగే వెలుగుతూ ఉండాలనీ, నిత్యం సుఖసంతోషాలతో, హాయిగా నవ్వుతూ బతకాలనే సింబాలిక్‌గా నిర్వహిస్తున్న ఈ దీపాలంకరణ కార్యక్రమానికి మహిళలు భారీ సంఖ్యలో హాజరు కావాలని మహిళాశాఖ అధ్యక్షురాలు మేఘమాల, కార్యదర్శి బాలామణి విజ్ఞప్తి చేశారు.



### మరికొన్ని జరగబోయే కార్యక్రమాలు (ప్రతిపాదిత)

- డిసెంబర్ 12 నాడు — మధుబాపు ఆర్కెస్ట్రా
- డిసెంబర్ 24 నాడు — మార్గశిర లక్ష్మీపూజ
- డిసెంబర్ 26 నాడు — స్వరమాధురి ఘంటశాల పాటల కార్యక్రమం
- జనవరి 10, 2016 నాడు — పిక్‌నిక్ (విహారయాత్ర)
- జనవరి 9, 2016 నాడు — వెల్‌కమ్ - 2016
- జనవరి 18, 2016 నాడు — సంక్రాంతి పసుపు కుంకుమ


సమస్త తెలుగు ప్రజానీకానికి
**ఆంధ్రమహాసభ తరపున హార్ధిక**
**దీపావళి పర్వదిన శుభాకాంక్షలు**


## తెలుగోడు

సాహితీ దర్పణం

- గుండారి శ్రీనివాస్

శ్రమ శక్తికి నిదర్శనం
నాలుగు శతాబ్దాల వైభవం
తీపి చేదు జ్ఞాపకాలు
ఎగరేసిన జయకేతనం
మరాఠీ గడ్డపై మాసిపోని గురుతు
తెలుగోడంటే... చెమటోడ్చిన చరిత్ర..
చెరిగిపోని చరిత్ర...

బతుకు బాటలో పయనం
ముంబై జీవన పోరాటం
నిర్మాణంలో కీలక పాత్ర
సన్మానంలో అగ్రస్థానం
స్వర్ణాక్షరాల గత కాలపు చిత్రం
తెలుగోడంటే...చెమటోడ్చిన చరిత్ర..
చెరిగిపోని చరిత్ర...

ఐక్యంగా కదిలి
మహారాష్ట్ర పోరాటంలో
సమిధలైన యాది
ఉన్నత పదవుల అధిరోహణ
రాజకీయంగా ఎదిగి
గుడి గోడలకు పూతలాగా మారి
బడి తలుపులకు తాళం చెవిలా దూరి...
తెలుగోడంటే...చెమటోడ్చిన చరిత్ర..
చెరిగిపోని చరిత్ర...!!

❀❀❀




అక్టోబర్ 28, కొ.కు. జయంతి సందర్భంగా...

## అవిశ్రాంత అక్షర హాలికుడు

# కొడవటిగంటి కుటుంబరావు

**(1909 - 1980)**




**- అశోక్‌కుమార్ (శ్రీశ్రీ సాహిత్య నిధి, విజయవాడ)**

**'..ఒరలో కత్తి నినాదం**
**ఒలిచిన పండు విధానం**
**సుతిమెత్తగ చెడుకుత్తుక**
**ఉత్తరించడం ప్రధానం..'**

**'సమాజంలో అసహాయులుగా ఉన్నవారిలో చైతన్యమూ, బెదిరివున్నవాళ్ళకు ధైర్యమూ, వ్యక్తిత్వం కోల్పోయినవాళ్ళకు వ్యక్తిత్వమూ ఇవ్వడం కన్న రచయిత తన రచనల ద్వారా చేయగల ఉత్తమమైన పని ఏమన్నా ఉందా...? లేదనుకుంటాను..'**

అంటూ రచయిత బాధ్యతను తెలియచెప్పిన కొడవటిగంటి కుటుంబరావు మార్క్సిస్ట్ మేధావి, కథకులు, నవలాకారులు, వ్యాసకర్త, విమర్శకులు, పత్రికాసంపాదకులు, రేడియో నాటక రచయిత, అనువాదకులు, హేతువాది, కె.కె.గానూ ప్రసిద్ధులు.


తెలుగులో వార, మాసపత్రికలకు నేటి అధునాతన రూపురేఖలు నలభై దశకం నాడే తీర్చిదిద్దిన సంపాదక మేధావి. సాంఘిక, ఆర్థిక, రాజకీయ జీవితాల వెనుకబాటుతనం పై, అన్యాయాలపై, అసమానతలపై, నిరంతర సాహితీ, సాంస్కృతిక, వైజ్ఞానిక యుద్ధం నడిపిన కలం యోధులు.



రాజకీయాలకూ జీవితానికీ, రాజకీయాలకూ సాహిత్యానికీ గల సంబంధాన్ని తెలియచేస్తూ, రచయితనేవాడికి స్పష్టమైన రాజకీయ దృక్పథం ఉండితీరాలనీ చెప్పిన నిబద్ధ సాహితీవేత్త.

క్లిష్టమైన సిద్ధాంత తత్వ విషయాలను అతిసరళంగా చెప్పగలిగిన గొప్ప తాత్వికులు. హేతువాదం, మానవతావాదం అంతర్లీనంగా కథలను తిరగరాసి పాలబువ్వల వయసునుండి బోసినవ్వుల వయసు వారి వరకు అత్యంత ప్రీతిపాత్రంగా 'చందమామ' మాసపత్రికను తీర్చిదిద్దిన బాల సాహితీవలలుడు. చిన్నాపెద్దా తేడా లేకుండా అడిగిన ప్రతి పత్రికకూ తన రచననీ, అందిన ప్రతి ఉత్తరానికి తన సమాధానాన్ని తిరుగు టపాలో పంపి ప్రోత్సహించిన ఉత్తమ సంస్కారి. ఒకే ఒక సన్నివేశం చుట్టూ అల్లిన సాహిత్య రూపకాల ప్రక్రియ 'గల్పిక'లకు ఆద్యుడు. ఒక్క కవిత్వం తప్ప సర్వసాహిత్య ప్రక్రియలను తడిమిన ప్రతిభావంతులు. తన మరణానికి అరగంట ముందు వరకు రాస్తూనే ఉన్న అవిశ్రాంత అక్షరహాలికులు.

నవ్య సాహిత్య పరిషత్తు (1935-1942) లో సభ్యులు. అరసం (1945-1970)లో ప్రముఖ పాత్ర వహించారు. 'అభ్యుదయ' పత్రిక సంపాదకవర్గం సభ్యులుగా పనిచేశారు. తరువాత విరసం(1970-1980) సంస్థాపక సభ్యులు. కొంతకాలం ఉపాధ్యక్షులు(రావి శాస్త్రితో కలిసి). శ్రీశ్రీ షష్టిపూర్తి సంచిక (01.02.1970)ను ఆవిష్కరించారు. విరసం తొలి ప్రచురణ 'ఝంఝు' కవితా సంకలనం ఆవిష్కరించారు. విరసం ప్రచురణ 'ఇప్పుడు వీస్తున్న గాలి' కథాసంకలనానికి సంపాదకులు. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం నిషేధించింది.




ఎమ్ఎస్సీ చదివిన కొ.కు. 1931లో వరంగల్‌లో టీచర్‌గా పనిచేశారు. తెనాలిలో కొంతకాలం ప్రెస్ నడిపారు. 1940-41లో ఆంధ్రపత్రిక వారపత్రికలో పనిచేశారు. 1942లో రెండో ప్రపంచయుద్ధపు పనులకు బొంబాయి, సిమ్లా, జయపూర్‌లలో పనిచేశారు. 1948లో తిరిగి 'ఆంధ్రపత్రిక' దినపత్రికలో చేరి, వారపత్రిక సంపాదకత్వ బాధ్యత స్వీకరించారు. 1952 లో 'చందమామ' లో చేరి, మరణించేవరకు పేరులేని సంపాదకుడిగా పనిచేశారు. 'కినిమా', 'ఆనందవాణి', 'యువ', మొదలైన పత్రికలకు దోహదం చేశారు.

1925లో బాల్యవివాహం జరిగి మొదటిభార్య 1939 లోనూ, 1944లో రెండో వివాహం జరిగి రెండు నెలల్లోనే రెండో భార్య ఆకస్మికంగానూ మరణించారు. 1945లో వరూధినితో జరిగిన రిజిష్టర్ పెళ్ళికి (తృతీయ వివాహం) బళ్ళారి రాఘవ పెళ్ళి పెద్దగా వ్యవహరించగా, శ్రీశ్రీ, మాగోఖలే సాక్షి సంతకాలు చేశారు. ప్రముఖ సైన్స్ వ్యాస రచయిత రోహిణీప్రసాద్, రచయిత్రి ఆర్.శాంతసుందరి వీరిద్దరి సంతానమే.

(ముంబై తెలుగు సాహితీ,సంగీత, సామాజిక రంగాల్లోఉన్న వారికి డా॥రోహిణీప్రసాద్ చిరపరిచితులే. ఆంధ్రమహాసభ జీవిత సభ్యులైన రోహిణీ ప్రసాద్ మహాసభలోనే కాకుండా ఎన్నో తెలుగు సంస్థల్లో కార్యక్రమాలు నిర్వహించిన విషయం విధితమే...)

కొ.కు.మొదటి కథ 'ప్రాణాధికం' ఎప్రిల్. 1931 'గృహలక్ష్మి'లో అచ్చయింది. పాఠకుల సంస్కారాన్ని పెంచడమే సాహిత్యపు పరమప్రయోజనంగా నమ్మిన కొ.కు. యాభైఏళ్ళు నిర్విరామంగా తన రచన చోటుచేసుకోని తెలుగు పత్రికే లేదన్నంత విస్తృతంగా సాహితీ సృజన చేశారు. కథలు, కథానికలు, గల్పికలు, నవలలు, నవలికలు, రేడియో నాటకాలే కాకుండా, రాజకీయం, చరిత్ర, సామాజికరంగం, సినిమారంగం, శాస్త్రవిజ్ఞానం, హేతువాదం, సాహిత్యం, హోమియోవైద్యం, బాలసాహిత్యం, సంగీతం, ఫోటోగ్రఫీ, మొదలైన విభిన్న అంశాలపై అసంఖ్యాకంగా వ్యాసాలూ రాశారు. రెండు సినిమాల్లో చిన్నచిన్న వేషాలు వేశారు. డిటెక్టివ్ కథలూ, నవలలూ, రాశారు. కొ.కు. 'తార' నవలకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ అవార్డు వచ్చింది.


కొ.కు.కథలూ, నవలలూ, గల్పికలూ, రేడియో నాటికలూ 'కుటుంబరావు సాహిత్యం'గా (12 సంపుటాలు) కేతు విశ్వనాథరెడ్డి సంపాదకత్వంలో విశాలాంధ్ర ప్రచురణాలయం ప్రచురించింది. కొ.కు. వ్యాసాలను 'వ్యాసప్రపంచం'గా (8 సంపుటాలు) చలసాని ప్రసాద్, కృష్ణాబాయిల కూర్పులో విరసం ప్రచురించింది. కొ.కు. శతజయంతి సందర్భంగా సమగ్ర సాహిత్యాన్ని 'కొకు రచనా ప్రపంచం'గా (16 సంపుటాలు) చలసాని ప్రసాద్, కృష్ణాబాయి కూర్పులో విరసం ప్రచురిస్తోంది.

'మార్క్సిష్టు అవగాహనలో నేను ఓనమాలైనా నేర్చుకున్నానంటే అది కుటుంబరావు వద్దనే, అంటే అతనో అధ్యాపకుడూ నేనో శిష్యుణ్ణి అని కాదు. కొకు తో మాట్లాడడమే ఒక మార్క్సియన్ ఎడ్యుకేషన్' అని ప్రశంసిస్తూ 'ఆంధ్ర చెఖోవ్' గానూ, 'గోర్కీ'గానూ మహాకవి శ్రీశ్రీ అభివర్ణించిన కొడవటిగంటి కుటుంబరావు 1909. అక్టోబర్ 28, గుంటూరు జిల్లా తెనాలిలో జన్మించారు.

1980 ఆగష్ట్, 17 మద్రాస్‌లోని స్వగృహంలో కన్ను మూశారు.

❀❀❀




సమస్త తెలుగు ప్రజలందరికీ హార్ధిక
దీపావళి
శుభాకాంక్షలు
"మీ జీవితాలు నుండి పున్నమిలాగా
వెలుగుతూ ఉండాలనీ
మీ మనసుల నిండా దీపావళి వెలుగులు
నిండాలనీ మనసారా అకాంక్షింస్తున్నను"
తాళ్ళ తిరుపతి వెంకటేశం
ప్రధాన కార్యదర్శి
వివేక గ్రాంథలయం
డైరెక్టర్
ఆనంద నిలయం - సీనీయర్ సిటిజన్స్ హెూమ్

# HORIZON GROUP

Builders & Developers





A-245, Balaji Bhavan,
Plot No. 42A,
Sector-11,
CBD Belapur,
Navi Mumbai - 400 614

Tel.: 022-27560442
E-mail: reddymk@gmail.com
www.horizonlivingspaces.com

Advt.

"Darpanam" The official inhouse monthly news letter of "The Bombay Andhra Mahasabha & Gymkhana"
*(For Members only)* Oct. - Nov. - 2015

॥ గణేశయ నమ ॥





అవినాశ్ పాటిల్
మయూర్ అవినాశ్ పాటిల్
అస్మిత అవినాశ్ పాటిల్

# మయూర్ క్యాటరర్స్

## మరియు డెకొరేటర్స్





సమస్త తెలుగు ప్రజలందరికీ హార్థిక



# దీపావళి శుభాకాంక్షలు



పెళ్లి మరియు ఇతర శుభకార్యములకై
రుచికరమైన భోజనాల కొరకు సంప్రదించండి

93222 24550 / 93249 23020 / 93242 42458 / 98211 47636
90042 00752 / 76668 96756 / 93200 09652
022 - 24306246 - ఫాక్స్ - 022-24331927

E-mail: mayurcaterers@gmail.com
Web: www.mayurcaterers.net

తావ్‌డే వాడి, రూమ్ నం. 05, భవాని శంకర్ రోడ్, చిత్‌లే పత్, పోర్చుగీస్ చర్చ్ వెనుక,
వర్తక్ హాల్ పక్కకు, దాదర్ (ప.), ముంబాయి - 400 028

Advt.